# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 1 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 16


## ఆలీఘర్ మహోత్సవ్‌లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





మిగతా 2లో

# వడిగేపల్లిలో సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ

**పింఛన్లు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి సవితమ్మ,జిల్లా ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**గోరంట్ల జనవరి 31 మనం న్యూస్ :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. తన సొంత నియోజకవర్గమైన పెనుగొండ నియోజకవర్గంలోనిగోరంట్ల మండలం వడిగేపల్లిలో శనివారం ఎన్టీఆర్ భరోసా' పింఛన్లు కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు,జిల్లాకలెక్టర్ శ్యాంప్రసాద్, ఆర్డీవో ఆనంద్ కుమార్‌తో కలిసిలబ్ధిదారులుఇంటి వద్దకేవెళ్లి పెన్షన్లు పంపిణీచేశారు.లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను ఆప్యాయంగా

మిగతా 2లో



## నూతన రోడ్డు నిర్మాణంలో నాణ్యత డొల్ల

- ప్యాచులోనూ అద్వానమా!?
- రోడ్డు వేశామా...బిల్లు చేసుకున్నామా
- కొంతమంది కాంట్రాక్టర్ల నైజం
- నాణ్యతను పరిశీలించాల్సిన ఇంజనీర్ అధికారుల పర్యవేక్షణ కరువు
- ఇస్తారాజ్యాంగ రోడ్ల నిర్మాణం
- నాసిరకం రోడ్లు నిర్మాణాలతో.. ప్రభుత్వానికి ఎనలేని మచ్చా
- స్వలాభాల కోసం ప్రజల సొమ్ము దుర్వినియోగం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు,ప్రజలు



**డి. హీరెహాల్ జనవరి 31 మనం న్యూస్ :** మండలం లోని గవిసిద్దేశ్వర స్వామి క్రాస్ నుండి మల్పనగుడి గ్రామం కు వెళ్ళు ప్రధాన రహదారి నాశిరకం రోడ్డు నిర్మాణం... ఆదిలోనే అద్వానం అనే శీర్షికను “మనం దినపత్రిక“లో ప్రచురించిన కథనానకి ఎట్టకేలకు స్పందించి ప్యాచులు వేశారు. ఈ నేపథ్యంలో నిర్మాణం లో నాణ్యత డొల్ల బయటపడినప్పటికీ, ప్రస్తుతం వేసిన ప్యాచులు కూడా అద్వానంగా ఉన్నాయని ప్రయాణికులు,ప్రజలుఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.రోడ్డు నిర్మాణంలో పర్యవేక్షిం చాల్సిన ఇంజినీర్ అధికారుల పర్యవేక్షణ కొరవడడం తోనే ఇంత డొల్ల తనంతో రోడ్డు వేశారని ప్రయాణికులు వాపోతున్నారు.రోడ్డు ధ్వంసం అయిన చోట ప్యాచులు వేసిన ఆ ప్రదేశంలో ఖచ్చితంగా గుంతలుగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు.కాంట్రాక్టర్లు వారి

మిగతా 2లో



## చోరీల నియంత్రణలో మరింత కఠినంగా చర్యలు చేపట్టాలి

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్...**



**పుట్టపర్తి జనవరి 31 మనం న్యూస్ :** ప్రాపర్టీ కేసులలో రికవరీ పెంచాలని చోరీ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వారికి కౌన్సిలింగ్ ఇస్తూ వారి ప్రవర్తనపై దృష్టి సారించాలని,మహిళల భద్రతకు పటిష్టమైనచర్యలుతీసుకోవాలని,ప్రజలలో పోలీసుల పట్ల గౌరవం పెంచేలా పనితీరు ఉండాలని,నైట్ విజన్ డ్రోన్లతో నిఘా పెంచాలని,హైవేలు దగ్గర ఉన్న గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ బస్టాండ్లలో చోరీలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి సబ్ డివిజన్ లో ప్రధానమైన కేసులలో ముద్దాయిలకు కోర్టులలో శిక్షపడే విధంగా చూడాలని,ఫ్యామిలీ కౌన్సిలింగ్ లు సత్ఫలితాలు ఇస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని,కొత్తగా బాధ్యతలు

మిగతా 2లో




## అంబటి రాంబాబు నువ్వు మనిషి వేనా?



మిగతా 2లో

- నీ వ్యాఖ్యలు చూస్తే నీ కుటుంబ సభ్యులు కూడా సిగ్గుపడుతారు
- అంబటి వ్యాఖ్యలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- క్షమాపణ చెప్పకపోతే తెలుగు మహిళలు ఊరుకోరన్న సునీత

**అనంతపురం, జనవరి 31, మనంన్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబుని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్యం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ సభ్యత, సంస్కారం అన్నవి ఏ కోశానారాంబాబుకులేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో

# క్రమశిక్షణకు మారుపేరు మల్లారెడ్డి



**బెలుగుప్ప జనవరి 31 మనం న్యూస్ :** క్రమశిక్షణకు మారుపేరు మల్లారెడ్డి అంటూ, మల్లారెడ్డి ఎక్కడ పని చేసిన అక్కడ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగే వారంటూ జిల్లా విద్యాశాఖ అధికారి సురేష్ బాబు అదేవిధంగా జిల్లాసమగ్రశిక్షఅసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ, శ్రీశైలం దేవస్థానం మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున, గ్రూప్ మండల ఎంపీపీ పెద్దన్న పేర్కొన్నారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణము నందు బెలుగుప్ప ఎంఈఓ 1, గుత్తి డివిజన్ డిప్యూటీ డిఈఓ గా పదవి విరమణ పొందిన పాటిల్ మల్లారెడ్డి కిసన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ,ఎంఈఓలు,ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ అధికారులు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, హెచ్ఎం వెంకటప్రసాద్, యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, టిడిపి నాయకులుమల్లికార్జున, సర్పంచ్ రామ్మోహన్, పాల్గొనగా, ఎంఈఓ హరికృష్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు,

- వృత్తికి వ్యక్తిత్వంతో వన్నె తెచ్చిన వివేకి
- అక్షర ఆలయాల్లో ప్రేరణ నింపిన విహారి
- సమయానికి సంస్కారం నేర్పిన సాహసి
- జిల్లా విద్యాశాఖ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ
- శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు
- జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున
- డిప్యూటీ డీఈవోగా పదవి విరమణ పొందిన మల్లారెడ్డికి ఘన సన్మానం

మిగతా 2లో





## ఆలీఘర్ మహోత్సవ్‌లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం జనవరి 31 మనంన్యూస్** : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఆలీఘడ్ పార్లమెంట్ సభ్యులు సతీష్ గౌతమ్, హత్రాస్ పార్లమెంట్ సభ్యులు అనూప్ ప్రధాన్ ఆహ్వానం మేరకు ఆలీఘడ్‌లో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఆలీఘర్ మహోత్సవ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో ఆనందంతో కూడినఅనుభూతినికలిగించిందనిఅనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. అక్కడి ప్రజలు, నాయకులు చూపిన ఆప్యాయత, ఆదరణ తన హృదయాన్ని హత్తుకున్నని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. ఆలీఘడ్ వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన సన్మానం తనకు మరింత ఉత్సాహాన్ని, గర్వాన్ని కలిగించిందన్నారు. ఈ ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనివి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.



## అంబటి రాంబాబు నువ్వు మనిషి వేనా?

కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించా రన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకునిక్షమాపణచెప్పాలని..లేదంటే రాష్ట్రంలో తెలుగు మహిళలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## నూతన రోడ్డు నిర్మాణంలో నాణ్యత డొల్ల

స్వాలాభాల కోసం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నాసిరకం రోడ్లు వేస్తున్నారు. ఇలాంటి రోడ్లు వేసి బిల్లులు పడే వరకు జాగ్రత్తగా చూసుకుని బిల్లులు అయ్యాక మాకేం తెలియదు నాణ్యత తోనే వేసాం మేము వేస్తే తరతరాలు శాశ్వతంగా ఉంటాయి అంటూ బహిరంగగా చెప్పుకుని, ఇంకోచోట మరో పనులు కాంట్రాక్టు చేసేందుకు ఇలాంటి మాయమాటలు చెప్పడం కొంతమంది కాంట్రాక్టర్లకు సరా మామూలే అయిపోయిందని ప్రజల్లో చర్చానీయాంసంగా మారడం గమనార్హం. ఏది ఏమైనా ఇలాంటి నాణ్యత లేని రోడ్లు వేయడం వలన ప్రభుత్వానికి ఎనలేని మచ్చ వస్తుందని, ఇలాఅయితేప్రభుత్వంపైప్రజలకునమ్మకంపోయే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి ప్రజలు సొమ్మును దుర్వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్లకు మరలా పనులుఇస్తేఆదిలోనే డొల్ల బయటపడడం ఖాయమని ప్రజలు వాపోతున్నారు. కావున ఇప్పటికైనా స్థాయి అధికారులు స్పందించి అద్వానంగా వేసిన ప్యాచులను నాణ్యత గా వేసేలా చర్యలు చేపట్టాలని కనీసం ప్యాచులు వేస్తె సంవత్సరాలకాలం అయినా ఉంటాయి నూతంగా వేసిన రోడ్డు లో ప్యాచులు ఇలా ఉండడం పై చర్యలు కచ్చితంగా తీసుకువాలని, ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా చూడాలని ప్రయాణికులు కోరుచున్నారు.





# క్రమశిక్షణకు మారుపేరు మల్లారెడ్డి




ముందుగా అధికారులు, నాయకులతో కలిసి పదవి విరమణ పొందిన మల్లారెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు, పదివి విరమణ పొందిన మల్లారెడ్డి ముందుగా తల్లి సుశీలమ్మ కి పాదాభివందనం చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ విద్యారంగానికి మల్లారెడ్డి చేసిన సేవలు వినలేనివని, 37వ సం" సర్వీసు లో విద్యా రంగానికి మల్లారెడ్డి అంకిత భావనముతో, చేసిన సేవలు ఇతర ఉపాధ్యాయులకు ఆచరణీయమని, స్ఫూర్తిదాయకమన్నారు, పదవి విరమణ తర్వాత సమాజం కోసం ఆయన పని చేయాలని పలువురు సూచించారు. వృత్తినే దైవంగా భావించిన డీఈఓ ముక్కు సూటిగా వ్యవహరించేవాడిని ,అదే సమయంలో అందరికి సహాయం చేసే గుణం గల గుణవంతుడున్నాను, బెలుగుప్ప మండల విద్యాధికారిగా మండలంలోని విద్యకు సంబంధించిన సమస్యలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో తెలిపి పాఠశాల సమస్యలను తీర్చారని, హెచ్‌ఎంగా, ఎంఈఓగా పనిచేసిన మండలాల్లో సమయ పాలన కచ్చితంగా పాటించే వాడని పలువురు ప్రశంసించారు. వృత్తిపట్ల అంకితభావము, శ్రద్ధ, క్రమశిక్షణతో పనిచేసే వ్యక్తి అని, అతను ఒక కుమారుడిని మిలిటరీలో మేజర్ ఉద్యోగానికి పంపించాడు అంటే మల్లారెడ్డి దేశభక్తి ఎలాంటిదో అర్థమవుతుందని అన్నారు, ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో గడపాలన్నారు, అనంతరం పదవీ విరమణ పొందిన పాటిల్ మల్లారెడ్డి, సతీమణి సునందమ్మ కు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## వడిగేపల్లిలో సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ

అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి సవితమ్మ మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని,కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను ఈ సందర్భంగా అడిగారు. అదే విధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరైనా పలు కారణాలతో వరుసగా మూడు నెలలు పింఛన్ తీసుకోకపోయినా వాటిని ఒకేసారి ఇచ్చే సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు మంత్రి తెలిపారు.మంత్రి స్వయంగా గడప వద్దకు వచ్చి పింఛను అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు స్థానిక టిడిపి నాయకులు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## చోరీల నియంత్రణలో మరింత కఠినంగా చర్యలు చేపట్టాలి

తీసుకున్న ఎస్‌ఐలు మరింత బాధ్యతగా పనిచేయాలని,జిల్లా పోలీస్ అధికారులతో సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ నేర సమీక్ష నిర్వహించారు.జిల్లాలో చోరీలను నియంత్రించడంలో మరింత కఠినంగా చర్యలు చేపట్టాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ సంధర్భంగా పుట్టపర్తి లోని సాయి ఆరామంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, చోరీలు ,గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు. వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు అందించారు. మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జిల్లాలో చైన్ స్నాచింగ్ లు జరగకుండా చూడాలన్నారు.రాత్రి వేళల్లో ఎస్ హెచ్ ఓ లు సిబ్బందితో కలిసి బీట్ పెంచాలని,దొంగతనాలు, ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీలు పెంచాలన్నారు. చోరీలు చేయాలంటేనే దొంగల్లో భయం ఏర్పడే విధంగా పోలీస్ చర్యలు ఉండాలన్నారు. ప్రయారిటీ కేసులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతివారం ప్రాపర్టీ అపెండర్స్ ను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని,కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయాలన్నారు.ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చైన్ స్నాచింగ్ వల్ల నష్టపోయిన బాధ్యతలకు న్యాయం చేయాలని, ప్రతి సబ్ డివిజన్ లో ప్రధానమైన ఐదు కేసులలో మూడు నెలల లోపు ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చూడాలన్నారు.పోక్సో కేసులపై దృష్టి సారించాలన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవా లన్నారు.కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్‌కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు.జిల్లాలో నేరం జరిగిన వెంటనే పోలీసులందరూ ఐ హాలర్ట్ అని ఒక మెసేజ్ రూపకల్పనను జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ప్రతి పోలీసు అధికారి నిబద్ధతతో పని చేసి ప్రజలలో పోలీస్ గౌరవం పెంచే విధంగా చూడాలని ఎస్పీ సూచించారు. కేసులలో కోర్టుల పరంగా ఎదురయ్యే లీగల్ సమస్యలు, వివిధ కేసుల పై పుట్టపర్తి జడ్జ్ ముజీబ్ పసపల సయ్యద్ దృష్టికి తీసుకెళ్లగా వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఈ సందర్భంగా జడ్జ్ పోలీస్ అధికారులకు న్యాయ సలహాలు, సూచనలు తెలియజేశారు. ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. సత్ఫలితాలు ఇస్తున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు..జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు భార్యా భర్తల కుటుంబ సమస్యలు కౌన్సిలింగ్ ద్వారా సత్ఫలితాలు ఇస్తున్నాయి. కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఒకే నెలలో 36 మంది భార్యా భర్తల వచ్చిన ఫిర్యాదులకు డిఎస్పి శివ నారాయణస్వామి, సిఐనారాయణరెడ్డిలు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా లాయర్లు అయినా నరసింహులు ప్రభాకర్ రెడ్డిలు, వారికి కోర్టు కేసులలో ఆర్థికంగా మానసికంగా కృంగిపోకుండా భార్యాభర్తలు ఎలా ఉండాలి అనే అంశాలపై వారికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. దీంతో కౌన్సిలింగ్ ద్వారా ఎలాంటి కేసులునమోదు కాకుండా మంచి ఫలితాలు రావడంతో జిల్లా ఎస్పీ , లాయర్లు నర్సింహులు, ప్రభాకర్ రెడ్డిలను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఇదే స్ఫూర్తి అన్ని సబ్ డివిజన్లో కొనసాగించాలని ఎస్పీ తెలియజేశారు.ఈ సందర్భంగా లాయర్లు మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ ద్వారా ఎంతో మంది నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా చితికి పోకుండా ఉంటారని, జిల్లా ఎస్పీ గారు తీసుకున్న కార్యరూపం అభినందనీయమని ప్రజల చేత పోలీసుల చేత గౌరవింప పడేవిధంగా చేసిన జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు ,లీగల్ అడ్వైజర్ , సాయినాథ్ ఈ డిఎస్పీలువిజయకుమార్,మహేష్ హేమంత్‌కుమార్,నరసింగప్ప శివ నారాయణస్వామి ఇందిరా, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు,సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు



## దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన సీఐటీయూ

**లేపాక్షి జనవరి31 మనంన్యూస్ :**
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త కార్మికసమ్మెనువిజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం లేపాక్షి మండలంలోని పరిశ్రమలు, బ్యాంకుల యాజమా న్యాలకు సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసులు అందజేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్స్‌కార్మికుల ఉద్యోగ భద్రతను దెబ్బతీస్తున్నాయని, సమ్మె హక్కు, సంఘాలు ఏర్పాటుచేసుకునేహక్కులనునిర్వీర్యం చేస్తున్నాయని నాయకులు విమర్శించారు. వేతనాల పెంపు, పని గంటల నియంత్రణ, సామాజిక భద్రత కల్పించాలన్న డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.కార్మిక హక్కుల పరిరక్షణ కోసం అన్ని వర్గాల కార్మికులు, ఉద్యోగులు ఈ సమ్మెకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిరంగి ప్రవీణ్‌కుమార్,క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# బూతుల రాజకీయాలకు పరాకాష్ట అంబటి మాటలు సభ్యసమాజానికి అవమానం

▪ సుమోటోగా కేసు నమోదు చేయాలి ▪ సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని శిక్ష పడేలా చేయాలి ▪ మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



**మడకశిర, జనవరి 31,మనంన్యూస్:** మాజీ మంత్రి అంబాటి రాంబాబు మాటలు భూతుల రాజకీయాలకు పరాకాష్టగా సర్వ సమాజాన్ని అవమాన పర్చేలా ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పశువులు కూడా సిగ్గుపడేలా బరితెగించి మాజీ మంత్రి అంబాటి రాంబాబు మాట్లాడిన మాటలు తీరుకు నిరసనగా మడకశిర పట్టణం లోని వై ఎస్ఆర్ సర్కిల్ లో టిడిపి ఆధ్వర్యంలో అంబాటి రాంబాబు దిష్టి బొమ్మకు పెట్రోల్ పోసి నిప్పుశీటిచి కాల్చి బూడిద చేసారు. మాజీ ఎమ్మెల్సీతో పాటు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు, టిడిపి శ్రేణులు కలసి మీడియతో మాట్లాడారు.సర్వ సమాజం తల దించుకునేలా మాట్లాడిన అంబాటి రాంబాబును 24 గంటల లోపల రాష్ట్రం నుంచి సభ్య సమాజం నుంచి తరిమి వేయాలన్నారు. సభ్య సమాజానికి తలవొంపులు తెచ్చిన అంబటి రాంబాబు, జోగి రమేష్ లను వెంటనే రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు.పశువులు కూడా సిగ్గుపడేలా బరితెగించి అంబటి రాంబాబు మాట్లాడినమాటలుక్షమించరానివన్నారు. ఎన్‌డీడీబీ (నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు) నివేదికలో జంతు అవశేషాలు ఉన్నాయని స్పష్టంగా తేలినా కూడా చేసిన తప్పులకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ అయన తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు బరితెగించి మాట్లాడిన భాషను వింటే పశువులు కూడా సిగ్గుపడతా యన్నారు. హద్దూ అదుపూ లేకుండా దుర్మార్గమైన మాటలతో, బూతుల పురాణంలా నాయకులను కించపరుస్తూ మాట్లాడటం క్షమించరాని నేరమని స్పష్టం అయన చేశారు.చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అచ్చి వచ్చిన ఆంబతుల అసత్యాలు ప్రచారం చేస్తారా, హద్దు అదుపు లేకుండా దుర్మార్గమైన భాష బూతుల పురాణంతో నాయకులను కించపరుస్తూ మాట్లాడిన మాటలు సభ్య సమాజం సహించకూడదన్నారు. రాజకీయాలు దిగజారి పోయాయి అనడానికి అంబటి మాటలు నిదర్శనమన్నారు. ఈరోజు మాట్లాడిన భాష రెచ్చగొడుతున్న తీరు చూస్తుంటే వైసీపీ నేతలు ప్రజా జీవితంలో ఉండటానికే అర్హులు కాదన్నారు. రాజకీయాలు ఎంతగా దిగజారిపోయాయో చెప్పడానికి అంబటి , జోగి రమేష్ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. గతంలో వైసీపీ నేతలు అసెంబ్లీలో మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసి ప్రజల ఆగ్రహానికి గురై 11 సీట్లకే పరిమితమయ్యారని అయన గుర్తు చేశారు. అలాంటి పార్టీ నేతలు ఈరోజు కూడా అదే రీతిలో రెచ్చగొట్టే భాషతో మాట్లాడుతుంటే, ప్రజాజీవితంలో ఉండడానికి వారికేం అర్హత ఉందని అయన ప్రశ్నించారు.ఇటువంటి బూతుల పంచాంగం భవిష్యత్తులో ఎవరూ మాట్లాడకుండా తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై సుమోటోగా కేసు నమోదు చేసి, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని శిక్ష పడేలా చేయాలని ఆయన కోరారు. సభ్యసమాజం ఇలాంటి దిగజారిన రాజకీయ భాషను సహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో రొళ్ల మండలం టిడిపి కన్వీనర్ జి కె ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,ఏపీఐసీసీ రాష్ట్ర డైరెక్టర్ రొళ్ల కొండ రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు నాగరాజు,ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు,రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, వైస్ చైర్మన్ వెంకటలక్ష్మమ్మ,టిడిపి అధికార ప్రతినిధి నాగేంద్ర, క్లస్టర్ఇంచార్జిరవికుమార్, తెలుగు యువత అశ్వత, తాలూక ఎస్సీ సెల్ మారుతి,శంకర్, రమేష్, రవి, జనసేన శివాజీ,కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ధ్యేయం

– రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర,జనవరి 31,మనంన్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ తెలిపారు.మడకశిర మండలం, మెళవాయి పంచాయతీ పరిధిలోని జక్కేపల్లి, గుడ్డంపల్లి గ్రామాల్లో శనివారం చైర్మన్‌తోపాటు మెళవాయి మాజీ సర్పంచ్ నారాయణ గౌడ, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది కలసి పెన్షన్ లబ్దిదారుల నివా సాలకు వెళ్లి నగదు పంపిణి చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల 1వ తేదీన సూర్యుడు ఉదయించక ముందే పిన్షన్ లబ్దిదారుల గడప వద్దకు వెళ్లి, అదే విదంగా 1వ తారీకు సెలవుఉంటే ఒక రోజు ముందుగానే పెన్షన్ నగదు పంపిణి చేయడం జరుగుతున్నవిషయం తెల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మంజునాథ్,గడ్డంనరసేగౌడ,డీలర్ నరసేగౌడ,ఎల్ఐసి హనుమంతరాయుడు, అడ్వకేట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రాయదుర్గం పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

ఆర్టీసీ బస్టాండ్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం జనవరి 31 మనంన్యూస్ :** రాయదుర్గం పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ఆర్టిసి బస్టాండ్ విస్తరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. రాయదుర్గం ఆర్టీసీ బస్టాండ్ లో రూ.50 లక్షలతో చేపట్టిన విస్తరణ పనులకు శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ బస్టాండులో కొత్తగా మూడు అదనంగా ఫ్లాట్ ఫారాలతో పాటు దెబ్బతిన్న ఆర్టీసీ బస్టాండ్ భవనాన్ని పునర్ నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం పాత బస్టాండ్ నుండి నడుస్తున్న ఆర్టీసీ బస్సులు అన్నిటిని ఇక్కడ నుంచే బయలు దేరటానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగేప్రైవేటుబస్సులు కూడా ఇక్కడికి సమీపం నుండే బయలుదేరే విధంగా చూసుకోగలిగితే పట్టణంలో సాధ్యమైనంత వరకు ట్రాఫిక్ అంతరాయాలు తగ్గుతాయన్నారు. ముఖ్యంగా పాత బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్కు రద్దీ పెరిగిపోయి సాధారణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రైవేటు వాహనాలు, బస్సులు బళ్లారి రోడ్ లో ఎక్కడపడితే అక్కడ ఆపుతుండడం వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. సాయంత్రం వేళల్లో బళ్లారి రోడ్లో విపరీతమైన రద్దీ ఉంటుంది ఇవన్నీ పరిష్కారం కావాలంటే ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి బస్సుల రాకపోకలు సాగిస్తే ఫలితం మెరుగ్గా ఉంటుందన్నారు. అంతర్రాష్ట్ర సర్వీసుల విషయంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నట్లు తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీఅధికారులు గతంలోనే రెండు, మూడు సార్లు కూర్చొని వాటి విషయంపై చర్చించా రన్నారు. రాష్ట్ర ఆర్టీసీ ఎండి దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తగిన ప్రతిపాదనలతో ఇద్దరు మధ్యచర్చలు జరుగుతు న్నాయని త్వరలోనే పరిష్కారంఅవుతాయనితాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు.రెండు రాష్ట్రాల మధ్య చర్చలు ఫలప్రదమైతే బస్సు సర్వీసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణసౌకర్యాలు మరింత పెరుగు పడతాయని, త్వరగా సమస్య కొలికి వచ్చేలా శ్రద్ధ తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి,జిల్లా. అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, టశీకశాల హనుమంతు, కురుబ ప్రశాంతి, బండి భారతి, బంగి శంకర్, వై. వెంకటేశులు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీలో పాల్గొన్న తహసిల్దార్



**గుడిబండ జనవరి 31 మనంన్యూస్ :** గుడిబండ మండలం వ్యాప్తంగా శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాళ్ల పల్లిగ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 1న పంపిణీ చేయాల్సిన పెన్షన్లు ఫిబ్రవరి 1 ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందే ప్రభుత్వం నిర్ణయించడంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమాలుచేపట్టినట్లుఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు రాళ్లపల్లి డీలర్ నజీర్ ఎన్ఆర్ఎఫ్ నరేష్ పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్



**అనంతపురం, కలెక్టరేట్ జనవరి 31 మనంన్యూస్ :** అనంతపురం అర్బన్ పరిధిలోని లెనిన్ నగర్ (టివి టవర్ వద్ద)లో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, డబ్బులు ఏమైనాఇచ్చారా,మీకుఏమైనాసమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. ఒకటవతేదీనే పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఫిబ్రవరి ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 31వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో పద్మావతి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ముత్యాలమ్మ



అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ఎం.అంజనప్పకు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయలు, కదిరి దాసు అనే లబ్ధిదారునికి డిఎంహెచ్ఓ పెన్షన్ 15 వేల రూపాయలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ వెంకటనాయుడు, జిఎస్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శ్రీధర్ రావు, పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా ప్రయాణించండి..

రోడ్డు భద్రత మాసోత్సవాలు ముగింపు సందర్భంగా జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం జనవరి 31 మనం న్యూస్ :** ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతివాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేని పక్షంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే వాహనదారుడితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా రోడ్డునపడతారనిఅలాజరగకుండాఉండాలంటే తప్పనిసరిగా వాహనదారుడు, వెనకాల కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు..నేడు రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత మాసత్సవాల ముగింపు సందర్భంగా వాల్మీకి సర్కిల్లో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.



# మహాత్మాగాంధీ సందేశ యాత్ర పాదయాత్ర భేష్

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డికి అభినందనలు

## ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ రెడ్డి





**మడకశిర, జనవరి 31,మనంన్యూస్:** భారత దేశానికి స్వాతంత్ర్యశీ సాధించిన జాతిపిత మహాత్మాగాంధీ పై చేస్తున్న విషప్రచారానికి నిరసనగా మాజీ మంత్రి, ఏపీసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి గాంధీ సందేశ యాత్ర పాదయాత్ర చేసినశీదుకు ఏపీ సీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ రెడ్డి అభినందనలు తెలియజేశారు. గాంధీజీ చూపిన బాటలో రఘువీరా రెడ్డి తన స్వగ్రామం నీలకంఠాపురం నుండి హిందూపురం వరకు పాదయాత్ర చేయడం ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిదాయకమని, ఎంతో ఆదర్శ మని ఆమె ఎక్స్ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేసారు. గాంధీజీని అవమానపరిస్తే యావత్ భారత దేశాన్ని అవమానించినట్లేనన్నారు. స్వాతంత్ర్య పోరాట చరిత్రను కించ పరిచినట్లేనన్నారు. ఇది దేశద్రోహపు చర్యతో సమానమన్నారు.జాతి పిత మహాత్మాగాంధీ పేరును తొలగించాలని కేంద్రం చేసే కుట్రలను ప్రతి భారతీయుడు తిప్పికొట్టాల్సిన అవసరం ఆసన్న మయ్యిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళ రెడ్డి తెలిపారు.

# వన్నారనపల్లి వట్టేబెట్ట గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు పంపిణీ



**రొళ్ల, జనవరి 31,మనంన్యూస్:** రొళ్ల మండలం వన్నారనపల్లి, వట్టే బెట్ట,కల్లురొప్పం, కొత్తపాళ్యం, కెపి తాండ గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్దిదారులకు టిడిపి రాష్ట్ర కుంచిటివక్కలిగర సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ జికె ఈరన్న తదితరులు, స్థానిక నాయకులతో కలసి నగదు పంపిణి చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలనుకూడా అమలు పరుస్తూ అభివృద్ధి, సంక్షేమ వైపు పరుగులు తీస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమిప్రభుత్వద్యేయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ అధికారులు, సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రొళ్లలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు నగదు పంపిణీ

### - కన్వీనర్ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓలు

**రొళ్ల, జనవరి 31,మనంన్యూస్:** మండల కేంద్రమైన రొళ్ల లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్ధిదారులకు రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, స్పెషల్ అధికారి, పెనుకొండ డివి జనల్పంచాయతీ అధికారి శివ నారాయణరెడ్డి,స్థానిక ఎంపీడీఓ వై, నాగేశ్వర శాస్త్రిలు కలసినగదును పంపిణి చేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేడు ఆదివారం అయినప్పటికి కూడా మిగిలిన వారందరికీ పెన్షన్ నగదు పంపిణి చేయాల్సిందిగా వారు సచివాలయం అధికారులకు సిబ్బందికి సూచించారు. లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ నగదు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కోసం దేశ వ్యాప్త పోరాటానికి సిద్ధం

■ గాంధీ పట్ల బిజెపి కుట్రలు కుతంత్రాలు మానుకోవాలి ■ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి



**మడకశిర,జనవరి 31,మనంన్యూస్:** భారత దేశానికి స్వాతంత్ర్యశీ సాధించిన జాతిపిత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధన కోసం దేశ వ్యాప్త పోరాటానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాల్సిందిగా మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరా రెడ్డి తెలిపారు. గాంధీ పట్ల ప్రస్తుతం జరుగుతున్న అవమానం పట్ల అయన తన స్వగ్రామం నుంచి హిందూపురం వరకు గాంధీ సందేశ యాత్ర పాదయాత్ర ముగింపు సందర్భంగా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహంనకు పూల మాలవేసి ఘన నివాళు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యశీ తీసుకొచ్చిన మహాత్మా పట్ల కేంద్రం కుళ్ళు కుతంత్రాలు చేస్తూ అయన పేరు కనిపించకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం హామీ చట్టానికి విబి జి రామ్ జీ పథకంగా మార్పు చేయడాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్త



ఆందోళనకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అయన తెలిపారు. గాంధీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి యువత, విద్యార్థులను చైతన్య పరిచ్చేందుకు తన స్వగ్రామం నుంచి చేపట్టిన మూడు రోజులుగా చేపట్టిన గాంధీ సందేశ యాత్ర పాదయాత్రలో తనతో పాటు అడుగులు వేసి జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున అయన కృతజ్ఞతలు తెలియజేశారు. గాంధీ సిద్ధాంతాలు పై దాడి చేయడమంటే ఆది దేశ ఆత్మ పై దాడి చేయడమే అవుతుందని అయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఉపాధి హామీ పథకంను బలహీనపర్చి గాంధీ పేరును తీసేసేయడాన్ని తక్షణమే విరామించుకోవాలని అయన డిమాండ్ చేసారు.లేదంటే దేశ వ్యాప్తశీగా పోరాటానికి సన్నద్ధం కావడం ఖాయమని రఘువీరారెడ్డి స్పష్టం చేసారు.కేంద్రం లో ప్రభుత్వం) పార్టీలు మరువచ్చు కాని మహాత్మా గాంధీ పేరు మాత్రం దేశం ఉన్నంతవరకు ప్రజల్లో శాశ్వతంగా గుర్తుండి పోతుందన్నారు.ఉపాధిహామీ పథకం ప్రారంభించిన ఉమ్మడి అనంతపురము జిల్లా, శిశీగనమల నియోజకవర్గం బండ్లపల్లి గ్రామం నుంచే పోరాటానికి సన్నద్ధం అవుతామని రఘువీరారెడ్డి తెలిపారు. దీనిలో భాగంగానే తొలి ప్రయత్నమే మహాత్మాగాంధీ సందేశ యాత్ర పాదయాత్రనన్నారు.మూడురోజులుగా సాగిన రఘువీరారెడ్డి పాదయాత్రలో తాము కూడా సైతం అంటూ రఘువీరారెడ్డి సతీమణి శ్రీమతి సునిత రఘువీర్, తన ముద్దుల కుమార్తె శ్రీమతి అమృత్ వీర్, తన వారసుదారుడు అమిత్ వీర్, కోడలు దీక్షిత్ శర్మ, రెండేళ్ల మనవడు అరణ్యవీర్, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మ, రాజ్య సభ మాజీ సభ్యులు కెవిపి రామ చంద్రరావు, ఏపీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి



అంబాటి రామకృష్ణ, పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తులసి రెడ్డి,అనంతపురము మాజీ ఎంపి తలారి రంగయ్య, మడకశిర మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, ఏఐసీసీ సభ్యులు సేవామందిరం కెటీ శ్రీధర్, దాదాగాంధీ,కదిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం కమిటీ మాజీ చైర్మన్ శ్రీహరి ప్రసాద్, తదితర ఎందరో రాష్ట్ర స్థాయి నాయకులు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, శ్రేయోభిలాషులు,అభిమానులు,ఎందరో గాందేయ వాదులు, తనమన అనే వారు, వేలాదిమంది జనం గాందేయ వాది రఘువీరారెడ్డి వెంట అడుగులో అడుగులువేసి పాదయాత్రలో పాలుపంచుకోవడం విశేషం. మహాత్మాగాంధీ సందేశయాత్ర రఘువీర్ పాదయాత్ర చరిత్ర పుటల్లో నిలుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహమే లేదు.



# లబ్ధిదారుల గడప వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



**అమరాపురం, జనవరి 31,మనంన్యూస్:** అమరాపురం మండలం,పంచాయతీ కేంద్రమైన బసవన్నపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్దిదారులకు టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ, తదితరులు కలసి నగదు పంపిణి చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ సారి ఒకటవ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు నగదు పంపిణి చేయడం జరిగిందన్నారు. పండుటాకుల కళ్ళలో ఆనందం నింపే విధంగా కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంను నిరంతరంగా కొనసాగిస్తాందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెల్సిందే నన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలో ప్రజా సర్వేలో మళ్ళీ కూటమికే 55 శాతం ప్రజలు మద్దతు తెలపడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలోమాజీజడ్పీటీసీ కె. నరసింహ మూర్తి, టిడిపి మండల కన్వీనర్ ఇ. కృష్ణ మూర్తి, సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్, మడకశిర నియోజకవర్గం టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు పిఎస్ మారుతి ప్రసాద్, క్లస్టర్ కన్వీనర్ నవీన్, కో కన్వీనర్మంజుతారక్,స్థానికనాయకులు పరమేశ్వరప్ప, దాసరి రవి, శివకుమార్, తదితరులు, టిడిపి క్లస్టర్ ఇన్చార్జులు,ప్రధానకార్యదర్శులు, నాయకులు అన్ని అనుబంధకమిటీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ ఆలయంలో పూజలు



**రాప్తాడు, జనవరి 31,మనం న్యూస్ :** రాప్తాడు మండలం ప్రసన్నాయ పల్లి పంచాయతీ చిన్మయ నగర్ ముత్యాలమ్మ స్వామి ఆలయంలో ఆలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కావళ్ళు ఉత్సవాలను, పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో గణపతి, నవగ్రహ హోమం,పూర్ణహృతి మహా హారతులు పూజలు చేశారు. హాజరైన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు పి. శ్రీనివాసులు,ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆదెప్ప, దేవా, వాసి రెడ్డి,సురేష్ భక్తులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా సామాజిక పింఛన్లు పంపిణీ

**రాప్తాడు,జనవరి 31,మనం న్యూస్ :** రాప్తాడు మండలంలోని పల్లె పల్లెనా మండల అభివృద్ధి అధికారులు, సచివాలయం ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా కన్వీనర్కొండప్పమాట్లాడుతూ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సామాజిక పింఛన్లులబ్ధిదారులకుఒకరోజుముందుగానేనగదుపంపిణీ చేయించారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధికార్యక్రమాలునిర్వహించి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు.



# ఒకటవ తేది రాకనే ఇంటి వద్దే పింఛన్ డబ్బు వస్తోంది



- ఇది సీఎం చంద్రబాబుకు పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
- పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ.

**అనంతపురం. జనవరి 31 మనం న్యూస్ ప్రతినిధి :** ఒకటవ తేది రాకముందే ఇంటి వద్దకే పింఛన్ డబ్బు వస్తోందంటే.. పేదల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం ఆమె పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురం, కనగానపల్లి మండలం బద్ధలాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్ళి ఆమె పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పింఛన్ దారుల ఇళ్ల వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అని ఆమె ఆరా తీశారు. ప్రతి ఒక్కరి నుంచి దీనిపై హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ రీ సర్వేలో తలెత్తిన సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న తహసీల్దార్ తో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించారు. అలాగే గ్రామంలో 30 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. గ్రామంలోని పెద్దమ్మ దేవస్థానం దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం సమ ప్రాధాన్యతగా చూస్తోందన్నారు. సాధారణంగా ఒకటవ తేదిఆదివారంవస్తే.. 2వ తేది పింఛన్లు ఇవ్వచ్చుని.. కానీ పేదలు ఒక్క రోజు కూడా పింఛన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంకూడదని 31వ తేదీనే పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ దారుల విషయంలో చూపుతున్న శ్రద్ధ ఇది అన్నారు. పింఛన్ల పెంపుతో పాటు సూపర్ సిక్స్ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ.. 18నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే సునీత పేర్కొన్నారు.

తెదేపా నేతల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత పరామర్శ...ఈ కార్యక్రమం తర్వాత గ్రామంలో తెదేపా కార్యకర్త చాకలి చంద్రశేఖర్ గత మూడు రోజుల కిందట అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని ఎమ్మెల్యే పరామర్శించారు. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి అధైర్యపడవద్దని.. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన చాకలి కేశవ కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి కూడా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చెన్నేకొత్తపల్లి మండలంలోకూడా ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించారు. మేడాపురం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పసల అద్దాల కొండన్న ధర్మవరం





పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత గ్రామానికి వెళ్లి కొండన్నభౌతిక ఖాయానికి తెలుగుదేశం పార్టీ జెండాతో,పూల మాలలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామంలోని మూడు బావుల దగ్గర నివసిస్తున్న పసల కొండన్న గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు గత నెలలో అనారోగ్యంతో మరణించిన నీరుగంటి తిరుపాలప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నామాల గ్రామానికి చెందిన పాళ్యంరామమూర్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ఢిల్లీలో ఇంటర్నేషనల్ క్రాఫ్ట్ ఫెస్టివల్..

### ప్రదర్శనలో ధర్మవరం పట్టు వస్త్రాలు




**ధర్మవరం జనవరి 31 మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆత్మనిర్భార్ కార్యక్రమంలో భాగంగా శనివారం నుండి ఫిబ్రవరి 15 వరకూ న్యూ ఢిల్లీలోని పరీదాబాద్ సూరజ్ ఖండ్లో ఇంటర్నేషనల్ క్రాఫ్ట్ ఫెస్టివల్ జరుగనుంది. దేశవ్యాప్తంగా చేనేత, హస్త కళాకారులను ప్రోత్సహించడం కోసం ఈ ఇంటర్నేషనల్ క్రాఫ్ట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. ఇందులో దేశ నలుమూలాల నుంచే కాక, కెన్య, ఊగాండ, బ్రెజిల్, శ్రీలంక, బెర్ముడా, కువైట్ తదితర దేశాలకళాకారులు కూడా పాల్గొంటున్నారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత జాతీయ అవార్డు గ్రహీత జూజారే నాగరాజుకు ప్రత్యేక ఆహ్వానంఅందింది. ఈ ఫెస్టివల్ లో,ధర్మవరం పట్టు చీరలు, పట్టు పావడాలు, డ్రెస్ మెటీరియల్స్, పట్టు పంచెలు, శాలువాలు, కలంకారి చీరలు,తదితర వస్త్రాలను అమ్మకానికి ఉంచినట్లు డిజైనర్ నాగరాజు తెలిపారు.



# పట్టుదలతో చదవండి ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు

### – పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదు
### – సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ



**బెలుగుప్ప జనవరి 31 మనంన్యూస్ :** పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరో హిస్తారని సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్నకేజీబీవీ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదలతో చదివితే సాధించ్లేనిది ఏది లేదంటూ ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు, ఇంటర్మీడి యట్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులు శ్రద్ధ పెట్టి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు,అలాగే పాఠశాలలో అధ్యాపకులు కూడా విద్యార్థుల మీద శ్రద్ధ పెట్టి బాగా తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్న బాయి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతలో బుల్లితెర నటులతో రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం

### హెల్మెట్, సీట్ బెల్టు, రోడ్డు సేఫ్టీ నిబంధనలపై ప్రజలకు అవగాహన



**అనంతపురం. జనవరి 31 మనం న్యూస్ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుల్లితెర నటులతో కలిసి రోడ్డు భద్రతపై శనివారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచనలతో స్థానిక క్లాక్ టవర్ సెంటర్ వద్ద బుల్లితెర నటులు సుస్మిత, ప్రభాకర్ , పవన్ సాయి, అనిల్ , శ్రీరాం, తదితరులు రోడ్డు భద్రత నిబంధనలు కల్గిన ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బుల్లితెర నటులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్టు వేసుకోవాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని వారు హెచ్చరించారు. అలాగే... అతి వేగంగా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంకన్ డ్రైవింగ్) వల్ల కేవలం వాహనదారులే కాక అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పోతున్నాయన్నారు. కనుక ప్రజలంతా డ్రంకన్ డ్రైవింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది చట్టాల భయంతో పాటించాల్సిన అంశం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి నైతిక బాధ్యతయని తెలిపారు. కుటుంబ సభ్యుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. బుల్లితెర నటుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో సి.ఐ లు వెంకటేష్ నాయక్ , వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , డిస్కవర్ అనంతపురం అనిల్ , పలువురు ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.




# ఐసిడిఎస్ మడకశిర ప్రాజెక్ట్ పరిధిలోని 12 సాక్ష్యం అంగన్వాడి కేంద్రాలు మంజూరు

### సీడీపీఓ నాగమల్లేశ్వరి

**మడకశిర, జనవరి 31,మనంన్యూస్:** మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 12 అంగన్వాడి సాక్ష్యం కేంద్రాలు మంజూరైనట్లు సీడీపీఓ నాగమల్లేశ్వరి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో సీడీపీఓ మాట్లాడుతూ కొత్తగా మంజూరైనా 12సాక్ష్యం అంగన్వాడి కేంద్రాలలో రోళ్ల మండలం ఎల్. వద్రహట్టి కాకి 2, పి. గొల్ల హట్టి, దొడ్డేరి ,అగ్రహారం. అగళి మండలంనకు సంబంధించి ఎచ్ టీ హళ్లి,మడకశిర మండలం కదిరేపల్లి, మనూరు 1, జిల్లేడు కుంట 2, రేకుల కుంట 1, గౌడనహళ్లి 3, టీ.డీ.పల్లి 1 అంగన్వాడి కేంద్రాలకు 12 వస్తువులు పంపిణి చేయడం జరిగిందన్నారు. వాటిలో అంగన్వాడి కేంద్రంలో వంట సామాన్లు పెట్టుకునే స్టాండ్ ,పెద్ద బకెట్, నీళ్ల డ్రమ్ము ,పెద్ద బాక్సులు 4సెట్టు, పాత్రలు కడిగినవి పెట్టుకునే స్టాండ్, పిల్లలకు కోడుగుడ్డు తినడానికి గిన్నెలు, ప్లేట్లు, గ్లాసులు ,కొలత డబ్బాలుఒకలీటరు, 1/2 లీటరు,250 గ్రాం. 100 గ్రాం, అలాగే చిన్న బాక్సులు ఒక లీటరు ,1/2 లీటర్, 250గ్రాం, స్పూన్లు,వస్తువులు రావడంతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ వారి ఆదేశాలమేరకు, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి ప్రమీల ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలోఅంగన్వాడికేంద్రాలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ అంగన్వాడి కేంద్రాలలో



ఇప్పటికే న్యూట్రి గార్డెను బాల పెయింటింగ్స్, అవుట్డోర్, ఇండోర్ గేమ్స్ కి సంబంధించిన ఆట పరికరాలు,పిల్లలుకూర్చోవడానికి టేబులు చైర్లు వంటివి అన్నీ కూడా సరఫరా అయ్యాయన్నారు. అలాగే నీటి సదుపాయాలు టాయిలెట్ సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందని సీడీపీఓ నాగమల్లేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో అగళి, రొళ్లమండలాలఅంగన్వాడీ సూపర్వైజర్ లీలావతి, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు నగదు పంపిణి

### – టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి

**అమరాపురం, జనవరి 31,మనంన్యూస్:** అమరాపురం మండలం, తమ్మడేపల్లి పంచాయతీ దేవగానపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఈ. కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులతో కలసి నగదు పంపిణి చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబుకు దక్కిందన్నారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే శనివారం లబ్దిదారులకు నగదు పంపిణి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగరాజు, డీలర్ హనుమంతరాయ నాయకులు టైలర్ రామాంజినేయులు, సిద్దేశ్వర పాల్గొన్నారు.



## ఇంటింటికి పెన్షన్ పంపిణీ



గార్లదిన్నె జనవరి 31 మనంన్యూస్ : మండలం పరిధిలోని మర్తాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆదివారం సెలవు కావడంతో , ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ ఆదేశాల మేరకు గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన సూర్యుడు ఉదయించక ముందే పెన్షన్ లబ్ధిదారులు గడప వద్దకే వెళ్లి అదే విధంగా ఒకటో తారీకు సెలవ ఉంటే ఒక రోజు ముందుగానే పెన్షన్‌పంపిణీచేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో చల్లా నాగరాజు,వీరనారాయణ,వార్డుసభ్యులుసుబ్బారావు,ఎంపీటీసీ బోయరా, వీరాంజనేయులు స్టోర్‌డీలర్ తాతయ్య ఓబులేసు వెంకటేశ్వర్లు తిరుపాలు పాల్గొన్నారు



## రమేష్ హత్యను ఖండిస్తున్న దళిత సంఘాలు



పామిడి జనవరి 31 మనంన్యూస్ : స్థానిక మండల పరిధిలోనీ దళిత సంఘ నాయకులు మూకుమ్మడిగా . ఏం ఆర్ పి ఎస్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంది మడుగుల టి.యం. రమేష్ ను ట్రాక్టర్లతో తగిలోంచి హత్య చేసిన వారిని ఎంతటి వారినైనా వెంటనే అరెస్ట్ చేయాలని హత్యను ఖండిస్తు అనంతపురం జిల్లా, పామిడి లో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండలంలోని దళిత సంఘాల నాయకులు పాల్గొన్నార

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి

రొళ్ల, జనవరి 31,మనంన్యూస్: ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మడకశిర మార్కెట్ యార్డు చైర్మన్ బిఎస్ గురుమూర్తి తెలిపారు. రొళ్ల మండలంలోని ఎచ్.టి. హళ్లి, కాలువపల్లి,జిరిగే పల్లి మల్లినమడుగు,గ్రామాల్లో శనివారం పెన్షన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ చేసినట్లు అయన తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెలా 1వ తేదీన సెలవు వస్తే ఒక రోజు ముందుగానే పెన్షన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ చేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమగ్రాభివృద్ధి సాధించాలి

■ జిల్లా స్పెషల్ ఆఫీసర్ గంధం చంద్రుడు, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకాంక్ష ■ 100 డేస్ ప్లాన్‌పై అవగాహనా కార్యక్రమం
■ విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమన్న స్పెషల్ ఆఫీసర్ ■ క్రీడల్లో బాగా రాణించాలని తెలిపిన కలెక్టర్



చిలమత్తూరు, జనవరి 31, మనం న్యూస్: విద్యార్థులు అన్ని రంగాల్లో సమగ్ర వికాసం సాధించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్ కమిషనర్, సత్య సాయి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల స్పెషల్ ఆఫీసర్ గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యా శాఖలో అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికపై మండలంలోని టేకులోడు క్రాస్ ఉన్నమహాత్మ జ్యోతిరావు పూలే ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథులుగాహాజరైన స్పెషల్ ఆఫీసర్ గంధం చంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. చదువుల్లో మరింత శ్రద్ధ వహించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యా యులు విద్యార్థుల చదువు, ఆహారం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ..విద్యార్థులకు క్రీడల్లో ప్రతిభ అవసరమని తెలిపారు. క్రమశిక్షణతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని,అన్నిరంగాల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు నిచ్చారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పెట్టిన 100 డేస్ ప్లాన్ విజయవంతం చేయదానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్, తహశీల్దార్ మనోజ్ కుమార్, జిలా పరిషత్‌డిప్యూటీసీఈఓ,సుబ్బయ్య, ఎమ్ఈఓ హను మంతరెడ్డి,ఇతరశాఖల అధికారులు, పాఠ శాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మిగులు బడ్జెట్ అని అధికారులు - లోటు బడ్జెట్ అని వైసిపి కౌన్సిలర్లు

**వాగ్వాదాల నడుమ సాగిన మున్సిపల్ కౌన్సిల్‌లో బడ్జెట్ సమావేశం - వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరణ అనంతరం రూ.375 కోట్ల వార్షిక బడ్జెట్ ఆమోదం**

హిందూపురం జనవరి 31 (మనంన్యూస్): హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ హాలునందు శనివారం 2026-27 సంవత్సరపు ప్రత్యేక బడ్జెట్ సమావేశము మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రవేశ పెట్టిన రూ.375 కోట్ల వార్షిక బడ్జెట్ కు కౌన్సిల్ అమోదం తెలిపింది. అంతకు ముందు కౌన్సిల్ హాల్ లో టిడిపి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మధ్య సాగిన బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున బడ్జెట్ అంచనాలను చదువుతున్న సమయంలో బడ్జెట్ నివేదిక తప్పులతడకగా ఉందని 24 వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర కుమార్ ఆక్షేపణ తెలిపారు. బడ్జెట్ నివేదికలు ఒక అంశంలో అప్పు బడ్జెట్ గా చూపించారని లేవనెత్తారు.అది అప్పు అంశం కాదని పన్నులు మరియు ప్రభుత్వం లోన్ల ద్వారా పూడ్చుకోవచ్చని కమిషనర్ సమాధానమిచ్చారు.



అందుకు వైసీపీ కౌన్సిలర్లు నాగేంద్ర కుమార్ కు మద్దతు పలకడంతో వాగ్వివాదం చేసుకొన్నారు. పురపాలక సంఘం యొక్క 2025-26 సంవత్సరపు సవరణ బడ్జెట్ అంచనాలు మరియు 2026-27 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను సంవత్సరపు ఆదాయము మరియు ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం వచ్చు గ్రాంటులను మరియు నష్టపరిహారములు తదితర పద్దుల డిమాండుపై సుమారు 95 శాతం మరికొన్ని పద్దులపై 100 శాతం వసూలు కాబడునని పరిగణలోనికి తీసుకొనబడి అంచనా రాబడిగాను, ఖర్చుల విషయములో కూడా రాబోవు సంవత్సరమునకు తగు విధముగా అంచానా వేసి 2025-26 సంవత్సరపు సవరణ బడ్జెట్ అంచనాలు మరియు 2026-27 సంవత్సరపు బడ్జెట్ రూ .375 కోట్ల, లక్షా 27 వేల 9 వందల అంచనాలు వేశారు. అభివృద్ధిపనులకుకేటాయించబడిన మొత్తములలో ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి షెడ్యూలు కులములు వారికి 17.10 శాతం షెడ్యూలు తెగలు వారికి 5.33 శాతం వికలాంగుల సంక్షేమము కొరకు 3. శాతం స్త్రీ మరియు శిశు సంక్షేమము కొరకు 5.శాతం నిధులను ఖర్చు



చేయవలసివున్నదని తెలిపారు. నిఖర నిధులలో 40 శాతం నిధులను మురికివాడలలో అభివృద్ధి పనులకు వెచ్చించవల సియున్నదనీ వెల్లడించారు. హిందూపురంపురపాలకసంఘం యొక్క 2025-26 సంవత్సరపు సవరణ బడ్జెట్ అంచనాలు 2026-27 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు కౌన్సిల్ ఆమోదము తెలిపింది.బడ్జెట్ సమావేశం రసాభాసగాసాగింది.ఇందుకు2026-27కు సంబంధించి బడ్జెట్ నివేదిక పట్టణ ప్రజలు నష్టపోయే విధంగా ఉందని వైసీపీ కౌన్సిలర్లు సమావేశాన్ని వ్యతిరేకించారు. బడ్జెట్ నివేదికను సవరించాలని, అప్పువద్దు.. అభివృద్ధి కావాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ నివేదిక సరిగా లేదంటూ సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించారు. అనంతరం సాధన సమావేశంలో ప్రవేశపెట్టిన అంశాలను కౌన్సిల్‌ఆమోదంతెలిపిందిఈసమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌బలరాం రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగళిలో 19వ విడత సామాజిక తనిఖీల ప్రజా వేదిక

■ తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన వాటిపై రికవరికి చర్యలు ■ డ్వామా పిడి విజయ ప్రసాద్

అగళి, జనవరి 31,మనంన్యూస్: మండల కేంద్రమైన అగళి మండల ప్రజా పరిషత్ కార్యాలయశీ ఆవరణంలో శనివారం 19వ విడత సామాజిక తనిఖీలోభాగంగా బహిరంగ ప్రజా వేదిక నిర్వహించారు.ఈ ప్రజా వేదిక డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ ప్రసాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక జడ్పీటీసీ ఉమేష్ ఆచారి హాజరయ్యారు. ఎంపీడీఓ గంగాధర్, ఎస్ ఆర్ పి సివెన్ మూర్తి, ఏ పిఒ మంజునాథ్ తదితరుల సమక్షంలో ప్రజా వేదిక ప్రారంభమైంది. దీనిలోభాగంగా అగళి మండలం నందు జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక నందు 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి 31 వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల పైన గత నెల డిసెంబర్ నెలలో సామాజిక తనిఖీనీ డిఆర్పీ లు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించిన నివేదికలు దానికి సంబంధించిన వాటిపట్ల సామాజిక ప్రజా వేదికలో చదివి వినిపించారు.ఈ ప్రజా వేదికలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 790 పనులకు గాను వజ్ పేమెంట్ కింద రూ 6 కోట్ల 63 లక్షలు, మెటీరియల్ పేమెంట్ కింద రూ 92 లక్షలు కూలీలకు, పండ్ల తోటల రైతులకు ఖర్చు చేయడం జరిగినట్లు వివరించారు. ఈ పనిని మొత్తం రైతు పొలాల్లో బౌండరీ ట్రంచ్ పనులకు, ఫీడర్ చానల్స్ కు, మట్టి రోడ్లు వేయడానికి, రైతు పొలంలో ఫారం పండ్లు త్రవ్వడానికి ఈ నిధులను వినియోగించడం జరిగిందన్నారు. ఈ పనులు పట్ల సామాజిక తనిఖీ వారు తనిఖీ నిర్వహించి ప్రజా వేదిక ద్వారా తెలియజేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీరాజ్ శాఖ వారితో సమన్వయం క్రింద మండలంలో 55 సీసీ రోడ్లు పనులకు గాను రూ 2 కోట్ల 75 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పై పనుల పైన సామాజిక తనిఖీ బృందం గత నెల రోజుల నుంచి తనిఖీలు నిర్వహించి తనిఖీ చేసినటువంటి నివేదికలను ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా వారి ఆధ్వర్యంలో నివేదికలను



ప్రజా వేదిక ద్వారా చదివి వినిపించగా మండలంలోని 13 గ్రామపంచాయతీలలో దాదాపుగా రూ 55 వేలు రికవరీ చేయాల్సిందిగా తేల్చడంతో వాటిని బాధితుల నుంచి రికవరీ చేయాల్సిందిగా పి డి ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ వారి నుండి సీసీ రోడ్ల పనులకు సంబంధించిన వాటిలో కూడా రూ 45 వేలు రికవరికి ఆదేశించారు. మిగిలిన 33 పండ్ల తోటల పనులలో తిరిగి మొక్కలు నాటు కోవాలని ఆదేశించారు. పడిపోయిన బౌండరీ ట్రెంచ్ మరలా తీయించు కొనేలా రైతులకు అవగాహన కల్పించాలని డ్వామా పిడి సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, డిఆర్పీలు, రైతు కూలీలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## వాల్మీకి మందిరంలో ఎంపీ అంబిక ప్రత్యేక పూజలు



**అనంతపురం జనవరి 31 మనంన్యూస్ :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలీఘడ్‌లో భగవాన్ మహర్షి వాల్మీకి మందిర్‌ను సందర్శించడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. భగవాన్ మహర్షి వాల్మీకి ఆశీస్సులు సమాజానికి శాంతి, సమృద్ధి అందించాలని ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు.



## ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి శ్రేణులు



**చెన్నేకొత్తపల్లి జనవరి 31 మనంన్యూస్ :** ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సాధారణంగా ఫిబ్రవరి 1వ తేదీన పంపిణీ చేయవలసి ఉండగా 1వ తేదీ ఆదివారం కావడంతో ముందస్తుగానే జనవరి నెల 31వ తేదీన ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్ బన్యాల సూర్య నారాయణ ( కోళ్ల సూరి ), కో క్లస్టర్ ఇంచార్జ్ బెస్త నాగార్జున, యూనిట్ ఇం చార్జ్ శివ, బూత్ కన్వీనర్ ఈడిగ చెన్నకేశవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల వ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మంత్రి టీజీ భారత్



**గుత్తి జనవరి 31 (మనంన్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉద్దేశించి వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తీవ్రంగా ఖండించారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి టీజీ భరత్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబటి రాంబాబు బుద్ధి, జ్ఞానం లేకుండా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అంబటి రాంబాబుపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీ పార్టీ వ్యవస్థాపకంగా ప్రజలను తప్పుదారి పట్టిస్తూ, సమాజంలో ఉద్రిక్తతలు సృష్టిస్తోందని ఆరోపించారు. అందువల్ల వైసీపీ పార్టీపై తక్షణమే నిషేధం విధించాలని మంత్రి టీజీ భరత్ డిమాండ్ చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, వైసీపీ నేతల వ్యాఖ్యలు హద్దులు దాటుతున్నాయని, ఇలాంటివి కొనసాగితే కఠిన పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందని మంత్రి పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

■ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి ■ ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**నల్లచెరువు, జనవరి 31 మనంన్యూస్ :** ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శనివారం నల్లచెరువు మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కూటమి నాయకులు అధికారులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. మొదట ఎన్టీఆర్ పింఛన్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఎమ్మెల్యే పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులు ప్రస్తావించిన రోడ్లు, డ్రైనేజీ కాలువలు, నూతన సామాజిక పింఛన్లు, ఇళ్ల మంజూరు, గృహ రుణాలు, సీఎం రిలీఫ్ ఫండ్ సాయం వంటి అంశాలను ఎమ్మెల్యే సవివరంగా తెలుసుకున్నారు. గ్రామ సచివాలయంలో సిబ్బంది కొరత కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించిన ఎమ్మెల్యే, ప్రజలకు ఎలాంటి అవరోధాలు లేకుండా కార్యాలయాలు సమర్థంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి కాంపౌండ్ వాల్ నిర్మాణంపై సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యలు కాగితాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా పరిష్కారం కావాలన్న దృఢ సంకల్పంతోనే ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వార్డు స్థాయి నాయకుడి నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులు, మండల స్థాయి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే, వ్యవసాయ భూములకు సంబంధించిన అంశాలపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించాలని ఎమ్మార్వో రవినాయక్‌కు ఆదేశించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలు పరిష్కారం కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిరునవ్వులు చూడడమే చంద్రన్న లక్ష్యం...



**ధర్మవరం అర్బన్ జనవరి 31 మనంన్యూస్ :** వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పింఛన్ల అందించి వారి ముఖములో చిరునవ్వులు చూడడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని సింగల్ విండో అధ్యక్షుడు మేకల రామాంజనేయులు, జంగం నరసింహులు పేర్కొన్నారు. శనివారం ధర్మవరం మండల పరిధి, లోని దర్శనమల గ్రామపంచాయతీలో సింగల్ విండో అధ్యక్షుడు, తెలుగుదేశం నాయకుడు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ ముందే పింఛన్లు పంపిణీ చేసి రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తుంది అన్నారు. గత ప్రభుత్వం చెప్పిన మాటను నిలుపుకోకుండా నిర్లక్ష్యం చేసిందని ఎద్దేవా చేశారు. అవ్వ తాతలకు కుటుంబంలో ఒక గౌరవాన్ని నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పింఛన్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య పింఛన్లు అందజేశారు. ప్రతి పింఛన్ లబ్ధిదారునికి సక్రమంగా పింఛన్లు అందించాలని కమిషనర్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీచైతన్యలో అట్టహాసంగా డాక్టర్ బిఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీట్



**అనంతపురం, జనవరి 31 మనంన్యూస్ :** నగర శివారులలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ పాము రాయి బ్రాంచ్‌లో శనివారం డాక్టర్ బిఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్‌కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు, అనంతపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌లకు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉమ్మడి అనంతపురం జిల్లా ఏజీఎం సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. ముఖ్య అతిథులతో కలిసి ఏజీఎం సుబ్బారెడ్డి డాక్టర్ బిఎస్ రావుకి పుష్పాంజలి సమర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, జాతీయ పతాకాన్ని, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి స్పోర్ట్స్ మీటును ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల నుండి వచ్చిన విద్యార్థులతో బ్రాంచుల వారీగా మార్చ్ ఫాస్ట్‌ను నిర్వహించారు. శాంతికి చిహ్నమైన పావురాలను, బెలూన్లను ముఖ్య అతిథుల చేతులమీదుగా ఎగురవేశారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి క్రీడలలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని శ్రీ చైతన్య బ్రాంచుల నుండి దాదాపు 1500 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్నారు. ఇందులో హై స్కూల్ విద్యార్థులందరికీ కోకో, వాలీబాల్, త్రో బాల్, రన్నింగ్ రేస్, షార్ట్ పుట్ క్రీడలను, ప్రైమరీ విద్యార్థులకు రిలే గేమ్స్, బాల్ త్రో, రన్నింగ్ రేస్ నిర్వహించారు. ఈ క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక పరిపక్వత సాధించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, అటువంటి క్రీడలు ఆడటానికి తగిన ప్రోత్సాహం అందించడంలో శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని అభినందించారు. మరొకముఖ్యఅతిథి అనంతపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ మాట్లాడుతూ.. తరగతి గది విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తే, ఆట స్థలం విద్యార్థులకు తమ భావోద్వేగాలను ఎలా అదుపు చేసుకోవాలో చెబుతుందన్నారు. క్రీడలు ఆడటం వలన విద్యార్థులకు గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని పెంపొందించు కుంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, డీన్‌లు, కోఆర్డినేటర్లు, రాష్ట్రస్థాయి ఆర్పీలు, ఏఆర్పీలు, పీఈటీలు, ఏవోలు, క్యాంపస్ ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# నా పేరు చెప్పి బెదిరింపులు, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు..



### అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక

**అనంతపురంజనవరి 31 మనంన్యూస్ ప్రతినిధి:** తన పేరుచెప్పి అక్రమాలకు, బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హెచ్చరించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలంతా తన వాళ్లేనని వారి జోలికి వెళ్తే సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు.ఇకపై ఇలాంటి వాటిని తాము ఉపేక్షించ మన్నారు.చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శనివారంఅర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమాన్నినిర్వహించారు.కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 922అర్జీలు రాగా,745 అర్జీలను పరిష్కరించామని,మిగిలిన వాటిని కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామన్నారు.గత నెల రోజులుగా ఓ పథకం ప్రకారం తనతో పాటు తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగుతోందన్నారు. కరపత్రాలతో సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నారన్నారు.అనంతపురంలో ఏదో జరుగుతోందన్న భయాందోళనలను సృష్టిస్తున్నారన్నారు.ఇప్పటికే వీటిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు.ఇది ఎవరు చేయిస్తున్నారో తనకు తెలుసన్నారు.ఎంత పెద్దనాయకుడైనా ఇక్కడ పార్టీ లైన్ ప్రకారం నడవాల్సిందేనని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను అతిక్రమిస్తేఅధిష్ఠానంచర్యలుతీసుకుంటుందన్నారు.తనపేరు,తన బంధువుల పేర్లు వాడుకుంటే సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరించారు.తన పార్టీ వారైనా, తన సన్నిహితులైనా సరే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# అంబటి రాంబాబు...నువ్వు మనిషివేనా !

■ అంబటి వ్యాఖ్యలపై ఫైర్ అయిన కుంచపు వడ్డే వెంకటేశులు ■ క్షమాపణ చెప్పకపోతే కఠిన చర్యలు తప్పవు

**అనంతపురం, జనవరి 31 మనంన్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబును వెంటనే వైసీపీ నుంచి సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు డిమాండ్ చేశారు. అంబటి వ్యాఖ్యలపైఆయనఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభ్యత, సంస్కారమన్నవి ఏకోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు,



ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా..అనినిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని కుంచపు వడ్డే వెంకటేశులు, దేవర్ల మురళి, నరేష్, బాషా సూచించారు.

# రౌడీ రాజ్యం కాదు అంబటి



■ చంద్రబాబును తిడితే చిప్పకూడే ■ అంబటి దుర్భాషలపై మండిపడ్డ టిడిపి నాయకులు

**ఆత్మకూరు జనవరి 31 మనం న్యూస్ :** వైసీపీ పార్టీ రౌడీల పార్టీ అని అంబటి రాంబాబును చూస్తే రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైందని ఇలాంటి రౌడీలు సమాజానికి పట్టిన క్షీడపురుగులని రాష్ట్రం నుండి వీరిని తరిమికొట్టాలని మండల టిడిపి నాయకులు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి మండల కన్వీనర్ శ్రీనివాసులు మండిపడ్డారు శనివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై దుర్భాషలాడిన పదజాలాన్ని తప్పుపట్టారు ప్రజాస్వామ్యంలో ఉండి గతంలో ప్రజాపాలకునిగా పదవీ బాధ్యతలను భవించి ఇలాంటి నీచపు మాటలు మాట్లాడడం విడ్డూరమన్నారు గత వైసిపి పాలనలో అక్రమాలకు అక్రమ సంపాదనకు ప్రాధాన్యమిచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు వీరి దురాగతాలకు విసుగు చెందే రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు వైసిపి పార్టీని భూస్థాపితం చేశారన్నారు కేవలం 11 సీట్లు ఇచ్చిన ఇంకా వీరికి బుద్ధి రాలేదని రాష్ట్రంలో వైసిపి గుండాలుగా చలామణి అవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు కూటమి ప్రభుత్వంలో రౌడీ షీటర్ల పాలన సాగదని చట్ట వ్యతిరేక పనులు వ్యవహరించిన భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు చంద్రబాబుపై ఆడిన దుర్భాషలను ప్రజలందరూ గమనించారని భవిష్యత్తులో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై అనవసరపు మాటలుమాట్లాడితేటిడిపిపార్టీ నాయకులు కార్యకర్తలుఅభిమానులుదేహ శుద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నారు ఇలాంటివి మరలా పునరావృతం అయితే గుడ్డలూడదీసి తంతామని ఖబడ్దార్ అంబటి అంటూ హెచ్చరించారు అంబటి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తామని అన్నారు ఈ సమావేశంలో టిడిపి నాయకుల కందుల ఓబుళపతి కొండారెడ్డి గుజ్జుల రామదాసు తదితరులు పాల్గొన్నారు

# నీచమైన సంస్కృతి ధోరణిలో వైకాపా నాయకుల ప్రవర్తన

■ అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం ■ అంబటి రాంబాబును అరెస్టు చేసి శిక్షించాలి ■ తక్షణమే అంబటి రాంబాబు చంద్రబాబుకు భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి



**ధర్మవరం అర్బన్ జనవరి 31 మనం న్యూస్ :** రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన దూషణల పర్వమే తిరిగి కొనసాగించాలని చూస్తున్నారని,ఎట్టి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వంలో ఇది కొనసాగదని అంబటి రాంబాబుని తెదేపా పట్టణ అధ్యక్షుడు పరిచే సుధాకర్, తెలుగుదేశం నాయకులు పురుషోత్తం గౌడ్, బేబీ, మీడియా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు హెచ్చరించారు. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు ధర్మవరం పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మను కళాజ్యోతి సర్కిల్లో దహనం చేశారు.అనంతరం అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్య పదజాలంతో దూషించిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబును తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మసులుకోవాలని లేదంటే రాష్ట్రం నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరిమి తరిమికొడతారని హెచ్చరించారు. తక్షణమే అంబటి రాంబాబు బేషరతుగా చంద్రబాబుకు క్షమాపణచెప్పితీరాలనితెలుగుదేశం పార్టీనాయకులుడిమాండ్చేశారు.ఈ సందర్భంగా అసభ్యపదజాలంతోదూషించినఅంబటిరాంబాబు పై చట్టపంమైన చర్యలు తీసుకుని అరెస్టు చేసి శిక్షించాలని తెలుగుదేశంపార్టీ నాయకులు పోలీసులను కోరారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెదేపానాయకులుతలారిచంద్రమోహన్, రాంపురం శీన, షరీఫ్, విజయ్ చౌదరి, బొట్టు కిష్ట, రాజప్ప, మొబైల్ సాయి, వంట రమేష్, ఇర్షాద్, అమర సుధాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# టేకులోడు లే అవుట్ పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్



**చిలమత్తూరు, జనవరి 31, మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరుమండలంలోని టేకులోడు లే అవుట్ ను జిల్లా ప్రత్యేక అధికారి, ఐఏఎస్ గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. టేకులోడుగ్రామంలోని లే అవుట్లో మంజూరైన ఇళ్లను పరిశీలించారు. అనంతరంలబ్ధిదారులతోమాట్లాడారు.లబ్ధిదారులందరూతొందరగా ఇళ్లను నిర్మించుకోవాలనిచెప్పారు.ఇళ్ల బిల్లులను ప్రభుత్వం త్వరగా మంజూరు చేస్తుందని తెలిపారు.అంతేకాకుండాప్రభుత్వంతాగునీటి సౌకర్యం, రహదారులు, విద్యుత్తదితరఅన్ని మౌలిక వసతులూ ప్రభుత్వం కల్పిస్తుందని వెల్లడించారు. పెనుగొండ ఆర్డీఓఆనంద్‌కుమార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోకి వైసీపీ మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తోంది

– టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు



**అనంతపురం రూరల్,జనవరి 31, మనంన్యూస్ :** వైసిపి నేత అంబటి రాంబాబు ఒక అచ్చోసిన ఆంబోతులా ముఖ్యమంత్రి చంద్రబాబుపై దూషణలకు దిగారని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆగ్రహంవ్యక్తంచేశారు. ఈ సందర్భంగా టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. మొదటి నుంచి రాంబాబు సంస్కార హీనంగా వ్యవహరించడం పరిపాటిగా మారిందన్నారు. గతంలోనే ఆయన రాసలీలల వ్యవహారాన్ని ప్రజలంతా చూశారన్నారు. ఆయనకు కనీసం నైతిక విలువలులేవని ధ్వజమెత్తారు. రాజకీయాల్లో విమర్శలు చేయడం సహజమని, కానీ సాక్షాత్తు ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మీద ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

# జాతీయ స్థాయిలో ఎంపికైన ఉత్తమ నాటకం కర్ణార్జున విజయం

**అనంతపురం జనవరి 31 మనంన్యూస్ప్రతినిధి :** జాతీయ స్థాయిలో ఉత్తమనాటకంగా ఎంపిక అయిన కర్ణార్జున విజయం ఆదివారం హైదరాబాద్ లో ప్రదర్శించబడుతోంది. శివాని ఆర్ట్స్ అసోషియేషన్ 16వ వార్షికోత్సవం సంద ర్భంగా హైదరాబాద్నగరంలోనివెస్ట్ మల్కాజిగిరి హనుమాన్ పేట కమ్యూనిటీ హాలులో జాతీయ స్థాయి పద్యనాటక పోటీలు, కూచిపూడి నృత్యోత్సవం,నాట్యగురువులకుశివాని పురస్కారాలప్రధానం వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. అనంతపురంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో లలిత కళాపరిషత్ ఉపాధ్యక్షులు రామ గోవింద సాగర్ దర్శకత్వం లో కర్ణార్జున విజయమనే సరికొత్త పద్య నాటకం జాతీయ స్థాయి పోటీలలో ఎంపిక కాబడి హైదరాబాద్ లో ప్రదర్శింపబడ నుండడంతో రామగోవింద సాగర్‌తో పాటుపలువురు కళాకారులు, నాటక అభిమానులు శనివారంరాత్రిహైదరాబాద్‌బయలుదేరి వెళ్లారు.ఈ ప్రదర్శనల్లో అనంతపురం లలిత కళాపరిషత్ వారి నాటకానికి ప్రథమ బహుమతి రాగలదని ఆకాంక్షిస్తున్నట్లు నాటక దర్శకులు రామగోవింద సాగర్ పేర్కొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల 3.0 పథకం ప్రారంభం

**ఉజ్వల యోజన పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ,జిల్లా ఇంచార్జి స్పెసల్ ఆఫీసర్ గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**గోరంట్ల జనవరి 31 మనంన్యూస్** : గోరంట్ల మండలంలో ఉజ్వల 3.0 పథకాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా ఇంచార్జి స్పెసల్ ఆఫీసర్ గంధం చంద్రుడు మరియు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొని ఉజ్వల 3.0 పథకం ను లాంచనంగా ప్రారంభించారు. ఈ పథకానికి అర్హత తెల్ల రేషన్ కార్డు కలిగి వుండి ఆ యొక్క రేషన్ కార్డు లో వున్న ఏ సభ్యుడి కి కూడా గ్యాస్ కనెక్షన్ కలిగి వుండరాదు, అటువంటి వారు ఈ పథకానికి అర్హులు. ప్రతి అర్హులకి సిలిండర్ డిపాజిట్ 1700/-, -150/-,6-924.50/- 5-100/-,స్టవ్ -990/-, ఈ మొత్తం 3,889.50/- ఈ పథకంలోపైతెలిపినసెట్టు మొత్తం పూర్తిగా ఉచితం. ఇది కేంద్ర ప్రభుత్వం వారి ప్రధానమంత్రి ఉజ్వల యోజనపథకం.పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, గోరంట్ల తహశీల్దార్ మారుతీ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు



## శ్రీదుర్గపాపనేశ్వర ఆలయం శిల్పకళా అద్భుతం

**సోనాగోయల్ ఐఎఎస్**



**లేపాక్షి జనవరి 31 మనంన్యూస్** : లేపాక్షి లో వెలసిన శ్రీదుర్గపాపనేశ్వర ఆలయం ను సందర్శించిన ఐఎఎస్ సోనాగోయల్ . సోనాగోయల్ కు స్వాగతం పలికి ఆహ్వానించిన స్థానిక తహశీల్దార్ సౌజన్య లక్ష్మీ. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం యెక్క శిల్పకళా అద్భుతం అని ఆమె కొనియాడారు. లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం నా అదృష్టం అని తెలిపారు. ఐఎఎస్ గోయల్‌ను సత్కరించిన ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి,ఆలయ పూజారులు

## అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకో.... డేగల కృష్ణమూర్తి



**సింగనమల జనవరి 31 మనం న్యూస్ :** అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు ఖబర్దార్ అంబటి రాంబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తిఅంబటి రాంబాబు బరి తెగించి మాట్లాడిన భాషను ఇంటే మూగ జీవులు కూడా సిగ్గుపడతాయని, హద్దు లేకుండా దుర్మార్గమైన మాటలతో కించ పరుస్తూ మాట్లాడటం క్షమించరాని తీవ్రమైన నేరమని డేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆంబోతు రాంబాబు కామాంధుడని రాష్ట్ర మొత్తం తెలుసని, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పై అంబటిరాంబాబుబూతుల పంచాంగం భవిష్యత్తులోఎవరోమాట్లాడకుండా తగినగుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనిసభ్య సమాజం ఇలాంటి దిగజారిన రాజకీయ భాషను సహించకూడదన్నారు. అంబటి రాంబాబుపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని శిక్షపడేలా చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

# వైఎస్ఆర్‌సీపీ అహంకార రాజకీయానికి టీడీపీ గట్టి హెచ్చరిక

**చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం**



**బత్తలపల్లి, జనవరి 30 మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైఎస్ఆర్‌సీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బత్తలపల్లిలో తెదేపా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని నాలుగు రోడ్ల కూడలిలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధంచేస్తూ తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు అంబటి రాంబాబుపై మండిపడ్డారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వైఎస్ఆర్‌సీపీ నాయకులకు ఇప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతున్నారని, ఆ రాజకీయ నిరాశలో భాగంగానే అంబటి రాంబాబు ఇలాంటి అసభ్య, అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులకు రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని, వ్యక్తిగత దూషణలు, అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను కాలరాసే చర్యలని అన్నారు. కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్ప, బత్తల మనోజ్, శ్రీరాములు, కిరణ్, బోయపాటి రాము, చంద్రశేఖర్, చిట్రా నాగభూషణ, దురగమప్ప, బాలకృష్ణ, నారాయణస్వామి, చల్లా నాయుడు, లోకనాథ్, రంగా నాయుడు, పుల్లయ్య, గోపాల్, కొండన్న, రమణప్ప, దిలీప్, కృష్ణమూర్తి, రాము, ఆదినారాయణ, అనంత్తయ్య, కృష్ణయ్య, బాల, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## పారిశుద్ధ కార్మికులకు పనిముట్లు పంపిణీ



**నల్లచెరువు, జనవరి 31: మనంన్యూస్ :** నల్లచెరువు మండల కేంద్రంలోని మేజర్‌పంచాయతీ సచివాలయం1 నందు సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో శనివారంపారిశుద్ధకార్మికులకు అవసరమైన పనిముట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పంచరత్నమ్మ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ సామగ్రిని అందజేశామని తెలిపారు. పారిశుద్ధ కార్మికులు అందజేసిన సామగ్రిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం ఈఓఆర్డీ బాబురావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రతను మెరుగుపరిచే క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికులకు అవసరమైన పనిముట్లను అందజేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా తోపుడు బండ్లు, ట్రై సైకిళ్లు,తడి చెత్తపొడి చెత్త వేరు చేసేందుకు బకెట్లు, విజిల్స్, మైకులు తదితర సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఆఫీస్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**డి. హీరేహాళ్ జనవరి 31 మనంన్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామం నందు ప్రతినెల లాగానే ఎంపిటిసి మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది సమక్షంలో అర్హులైన పింఛన్ దారులకు ఒక్కరోజు ముందే పింఛన్ పంపిణీ ని చేశారు ఈ సందర్భంగా ఎంపిటిసి మొండి మల్లికార్జున మాట్లాడుతూ ఆదివారం ఒకటో తేదీ కావడంతో ఒక్కరోజు ముందుగానే అనగా జనవరి 31న శనివారం అవ్వ తాతలకు వృద్ధులకు పింఛన్ పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనకే సాధ్యమని కొనియాడారు ఈ నేపథ్యంలో మండలంలో ఒక పండగ వాతావరణంగా మారిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బసవరాజు మాజీ ఎంపీటీసీ భీమిలింగ సొసైటీ డైరెక్టర్ శంకర్ సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# గుమ్మేపల్లిలో ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**సింగనమల జనవరి 31 మనంన్యూస్** : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం గుమ్మేపల్లి సర్పంచ్ డేగల లలితమ్మ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ డేగల లలితమ్మ రాష్ట్ర పంచాయతీరాజ్ చంబర్ కార్యనిర్వాక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఫిబ్రవరి 1వ తేదీ న ఆదివారం కావడంతో కావడంతో ఒక్కరోజు ముందుగా అనగా 31వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు



31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఉదయం 6 గంటల నుండి వృద్ధులకు వికలాంగులకు వితంతులకు ఇంటింటికి పింఛన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డేగల శ్రీనివాసులు డేగల నారాయణస్వామి వడ్డే రామాంజనేయులు డేగల లక్షమయ్య ఓబులేసుకురుబ ఓబుళపతి ఎర్రిస్వామి అధిరెడ్డి కురుబ శంకరయ్య బోయ నరసింహులు డేగల పెద్ద ఓబిలేసు బెస్త రంగయ్య వడ్డే నల్లప్ప సచివాలయ సిబ్బంది కేశవ నాగార్జున నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సియం చంద్రబాబును వ్యక్తిగతంగా అంబటి రాంబాబు దూషించిన విధానం పకృతి కూడా వదలదు



**కదిరి,జనవరి31(మనం న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మాజీ మంత్రి అంబటి రాంబాబు బూతులు తిట్టడం పట్ల స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్ర స్థాయిలో శనివారం మండిపడ్డారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాచంద్రబాబునాయుడునువ్యక్తిగతంగా అంబటి రాంబాబు దోషించిన విధానం ప్రకృతి కూడా వదలన్నారురాష్ట్రరాజకీయాలలోచంద్రబాబు చరిత్ర రికార్డు అని తెలుగు రాష్ట్రాల్లో ఆయన పోషించిన వారే అన్ని పార్టీలలో ఉన్నారన్నారు. అంతటి గొప్ప నేత చంద్రబాబును అరగంట ఆంబోతు రాంబాబు తిట్టడం సిగ్గుచేటు అన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ నేతలు చంద్ర బాబును దోషించడమే పనిగా పెట్టుకున్నారని అందుకు ఫలితం వైసీపీకి 11 సీట్లకు ప్రజలు పరిమితంచేశారన్నారు.మీ అమ్మ కడుపులోనుంచి ఎందుకుపుట్టినావని అనుకోవాలని మాట్లాడిన మనిషిహెలికాప్టర్ లో ఏడుకొండల మధ్యకుప్ప కూలి భాగాలు దొరక నటువంటి చావు వచ్చిందన్నారు. చంద్రబాబును దూషించిన రాజ శేఖర్ రెడ్డి తోపాటు మరికొందరి పరిస్థితి ఏమైందో తెలుసుకోలన్నారు. చంద్రబాబు నామరూపాలు లేకుండా టిడిపిని భూస్థాపితం చేస్తామని చెప్పిన కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారన్నారుఫోన్‌టాపరింగ్‌కేసులో దర్యాప్తుకు సహకరిం చలేని పరిస్థితిలో కేసీఆర్ ఉన్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.

- రాష్ట్ర రాజకీయాలలో చంద్రబాబుది ఒక రికార్డ్
- గొప్ప నేత చంద్రబాబును అరగంట ఆంబోతు రాంబాబు తిట్టడం సిగ్గుచేటు
- గత ఐదేళ్లు వైసీపీ నేతలు చంద్రబాబును దూషించడమే తప్ప చేసింది శూన్యం
- టీడీపీని భూస్థాపితం చేస్తామని చెప్పిన కెసిఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు
- ఫోన్ ట్యాంపరింగ్ కేసులో దర్యాప్తుకు సహకరించలేని పరిస్థితులలో కేసీఆర్ ఉన్నాడు

## జిల్లా కలెక్టర్,ఎస్పీని కలిసిన ఎస్సీ కమిషన్ మెంబర్



**హిందూపురం జనవరి 31 (మనంన్యూస్) :** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ ఎన్టీ రామాంజనమ్మ,, ఈ సందర్భంగా శనివారం సాయంత్రం విడివిడిగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు పుష్ప గుచ్చాలు అందించారు,జిల్లాలో ఎస్సీ వర్గాలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, అవమానాలు అరికట్టి వారికి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ ని కోరిన ఎస్సీ కమిషన్ మెంబర్ ఎన్టీరామాంజనమ్మ, అనవసరంగా ఎస్సీలపై దాడులు చేసే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు ఎస్సీ కమిషన్ మెంబర్ తెలిపారు, ఇదేవిధంగా జిల్లాలో అర్హుత గల ఎస్సీలు కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను కోరారు, ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు అర్హుత గల వారందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నట్లు ఆమె తెలిపారు,



## కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలంటు. వైకాపా నాయకులు ప్రత్యేక పూజలు



**కదిరి రూరల్ జనవరి 31 మనంన్యూస్ :** కూటమినేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైకాపా సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా వైకాపా నాయకులు శనివారం ప్రభుత్వ ఎస్టి ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దనున్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి నేతలు చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని కోర్టుకు సీబీఐ సెట్ అధికారులు చార్జిషీట్లు సమర్పించిన దానిని మళ్లీ రాజకీయం చేస్తూ నిజాలను కప్పి అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేస్తు భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరిస్తున్నారనివారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే వైసిపి ఎస్ ఈ సి సభ్యులు అత్తర్ చాంద్ బాషా పట్టణ అధ్యక్షులు బాబ్ జాన్ మండల కన్వీనర్లు, డీకే బాబు మణికంఠ నాయక్ రవికుమార్ రెడ్డి అశోక వర్ధన్ రెడ్డి కౌన్సిల్లర్లు కృపాకర్ రెడ్డి షబ్బీర్ , రాంప్రసాద్ మహమ్మద్ ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి నాయకులు సుధీర్ రెడ్డి జైనుల్లా విశ్వనాథ్ ఆనంద్ నాయక్ సర్పంచులు, గ్రామ కన్వీనర్ లు,వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, జగనన్న అభిమానులు పాల్గొన్నారు.



## లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వైకాపా పార్టీ నాయకులు పూజలు



**ధర్మవరం అర్బన్ జనవరి 31 మనంన్యూస్ :** తిరుపతి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తున్న కూటమినేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని ధర్మవరం నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..విష ప్రచారం ఇకనైనా ఆపాలని వైయస్ఆర్ సీపీ శ్రేణుల గుర్రం శ్రీనివాస్ రెడ్డి, చ కౌన్సిలర్ చందమూరు నారాయణరెడ్డి, సాయి కుమార్, బాల్ రెడ్డి, గడ్డం కుల్లయప్ప, పెద్దిరెడ్డి శ్రీనివాసులు రమేష్ లు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు కోట్లాది మంది ఆరాధ్యంగా బావించే వెంకటేశ్వరస్వామి ప్రసాదం గురించి నోటికొచ్చినట్లు విమర్శలు చేశారు. కనీస అవగాహనలేకుండా వైయస్ఆర్ సీపీ పై అబద్ధాలు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో జంతువుల కొవ్వు కలిసిందనీ మాట్లాడారు. రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుని చంద్రబాబు దిగజారి పోయారు. ఎన్‌డిడి బి, ఎన్‌డిఆర్ఐ ఇచ్చిన రిపోర్ట్ దృష్టిలో ఉంచుకొని కూటమి నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. పవన్ కళ్యాణ్ దుర్గ గుడికి వచ్చి మెట్లు కడగాలి. హిందుత్వం పై నమ్మకం ఉంటే చేసిన తప్పు సరిదిద్దుకోవాలి. రాజకీయ లబ్ధి కోసం జగన్ పై వైయస్ఆర్ సీపీ పై బురద జల్లాలనుకున్నారు. పైన వెంకటేశ్వర స్వామి అన్ని చూస్తున్నాడు ఎవరిని వదలడు. ఇప్పుడు మొహం చూపించుకోలేక కూటమి నేతలు దాక్కొని తిరుగుతున్నారు. ఎల్లో మీడియా తో మళ్ళీ అబద్ధాలు ప్రచారం చేయించాలని చూస్తున్నారు. ప్రజల



దగ్గరకు వచ్చి లెంపలు వేసుకొని, గుంజీలు తీసి క్షమాపణలు కోరాలి. భక్తులు స్వయంగా వచ్చి కూటమి నేతలు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసున్నారు. మళ్ళీ ఇలాంటి ప్రచారాలు చేయకూడదని డిమాండ్ చేస్తున్నారు. జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగింది. చంద్రబాబు గతంలో అభివృద్ధి పేరుతో అనేక గుడులు కూల్చేశారు.హిందువులుఅంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు గౌరవం లేదు. జంతువుల కొవ్వు కలిసిందిఅని సంవత్సరం పాటు అబద్ధపు ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు సద్బుద్ధి ప్రసాదించు స్వామీ

- తిరుమల లడ్డూ విషయంలో తప్పుడు ప్రచారాలపై వైసీపీ నేతల ఆగ్రహం - అనంతపురంలోని వైసీపీ కార్యాలయం వద్ద పాప పరిహార పూజలు

**అనంతపురం, జనవరి 31**
**మనం న్యూస్ ప్రతినిధి :**

పవిత్రమైన తిరుమల లడ్డు అంశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని స్థానిక వైసిపి నేతలు మండిపడ్డారు.తిరుమల లడ్డుకు వినియోగించిన నెయ్యిలో ఎటువంటి జంతు కలేబరాలు కలవలేదని సీబీఐ సిట్ నివేదికతో తేలిపోయిందన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు సద్బుద్ధిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. తిరుమల లడ్డూ అంశంలో కూటమి నేతలు తప్పుడు ప్రచారాలు సాగిస్తూ కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసున్నారన్నారు. వారి చర్యలకు నిరసనగా శనివారం స్థానిక వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయం వద్ద



వైసిపి నేతలు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో పాప పరిహార పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం కావాలనే చేసిన అసత్య ప్రచారాలను వైసీపీ నాయకులు ఖండించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు చేసిన దుష్ప్రచారాలు పూర్తిగా అబద్ధమని సిట్ నివేదికతో తేలిందన్నారు. ఇకనైనా ఇలాంటి విష ప్రచారాలకు స్వస్తి పలకాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సహించబోమని వైసిపి నేతలు స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని, దేవాలయాన్ని కూడా వదలకుండా దుష్ప్రచారాలు చేయడం తగదన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిసిన తర్వాత కూడా నిజాన్ని అంగీకరించకుండా ఫ్లెక్సీలు పెడుతూ దుష్ప్రచారాలు చేయడం సరికాదని వారు అన్నారు.ఇప్పటికైనా కూటమి నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసిపి నేతలు హితవు పలికారు. పాప పరిహార పూజా కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనంతలో సెలబ్రెటీ క్రికెట్ లీగ్ పోటీలు

ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం జనవరి 31**
**మనం న్యూస్ ప్రతినిధి :**

నగర శివార్లలోని ఆర్డీటీ స్టేడియంలో సినీ, బుల్లితెర నటులతో క్రికెట్ మ్యాచ్ పోటీలుశ్రేయోస్ గ్రాండ్ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఏసీసీఎల్ ఆధ్వర్యంలో జరిగిన సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రారంభించారు. ముందుగా సినీ, బుల్లితెర నటులను ఆయన పరిచయం చేసుకున్నారు.టాస్ ఎగురవేసి మ్యాచ్ ను ప్రారంభించారు. 14ఏళ్ల తర్వాత సినీ,బుల్లి తెర నటులు అనంతపురం రావడం తనకు ఎంతో ఆనందంగాఉందనిఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు.





అనంతపురంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటాన్ని తాము ఆహ్వానిస్తున్నామన్నారు.ఇది ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకొస్తుందన్నారు. ఈ సందర్భంగాశ్రేయోస్ గ్రాండ్ నిర్వాహకులను ఆయన అభినందించారు.

## ఎన్‌సిసి శిక్షణ తరగతులు ప్రారంభం

**ధర్మవరం అర్బన్ జనవరి 31 మనం న్యూస్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం నందు ఎన్ సి సి, సిటిఓ ( కేర్ టేకర్ ఆఫీసర్) నాగేంద్ర, ఎన్ సిసి మిలిటరీ ఆఫీసర్స్ క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి , దేశరక్షణ భావాన్ని తెలియజేస్తూ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఎన్ సి సి1948 సంవత్సరం నందు ప్రారంభమై ప్రస్తుతం ప్రతి పాఠశాల కళాశాల యందు శాఖలను ఏర్పరిచి విద్యార్థులను శారీరక మరియు మానసిక పరీక్షలు నిర్వహించి ఎన్ సి సి సైనిక అధికారులు 50 మంది విద్యార్థులను ఎన్నిక చేస్తూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ మరియు ఐక్యత భావం కలిగి దేశ సేవ, రక్షణకు సంసిద్ధులు కావాలని ఇందుకోసం తగిన శిక్షణ అంచాలంచెలుగా పొందాలని తెలిపారు. దేశంలో అస్థిరత ఏర్పడినప్పుడు యుద్ధ సమయంలో సహాయక గ్రూపుల్లో భాగంగా ఎన్ సి సి విభాగం తన వంతు బాధ్యతను కలిగి సేవా రక్షణకు విద్యార్థి స్థాయి గ్రూపు ద్వారా సత్ఫలితాలు పొందడానికి ప్రతిరూపం ఈ ఎన్ సి సి అన్నారు. అవకాశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు




రామక్రిష్టప్ప సిటిఓ నాగేంద్రకి ప్రోత్సాహాన్ని ఇచ్చి విద్యార్థులకుస్ఫూర్తినికలిగించారు, మరింత శిక్షణ తో ఎన్‌సిసి శాఖ ముందుకు వెళుతుందని ఎన్ సి సిఅధికారులు తెలియజేశారు ఎన్ సి సిశాఖ ఏర్పాటు శిక్షణ ప్రారంభం కావడంతో హెచ్ఎం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ హర్షంవ్యక్తం చేశారు.

## పలు పాఠశాలలను పరిశీలించిన అధికారులు



**కుందుర్పి, జనవరి 31 మనం న్యూస్ ;** మండల కేంద్రమైన కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎనుములదొడ్డిలో పి,ఎ,యల్ ,ల్యాబ్ లను అధికారులు పరిశీలించారు. అనంతరం యనమల్ దొడ్డి, జెడ్పిహెచ్ఎస్, తెనగల్లులో ఎస్ఎస్సి 100 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి ఉపాధ్యాయులతో వారు చర్చించారు. విద్యార్థులకు పది పరీక్షల పైన ఉత్తీర్ణత సాధనకై మార్గదర్శనం చేశారు. కరిగానిపల్లి లో జిఎఫ్ ఎల్ ఎన్ అమలుపైన ఏయం ఓ,లు నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చిఅవగాహన కల్పించినారు. పిఏఎల్ ఇది విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలు, వేగం మరియు అవసరాలకు అనుగుణంగా బోధన పద్ధతులను మార్చుకొని ఒక వినూత్న విద్యా విధానం అన్నారు. ల్యాబ్ పాఠశాలల్లో టాబ్లెట్లు లేదా లాప్టాప్‌ల వంటే స్మార్ట్ ఐసిటి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ పరికరాలను ఉపయో గించి విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అందించే ప్రదేశం అని చెప్పారు. ముఖ్య ఉద్దేశం. ప్రతి విద్యార్థి తమ సొంత వేగంతో నేర్చుకోవడానికి వారిలో ఉన్న అభ్యాస లోపాలను సంపాదించుకోవడానికి ఇది సహాయపడుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎయంఓ,పి. వేణు గోపాల్,అసిస్టెంట్ ,ఎయంఓ, ఫణిరాజ్ , అలెస్కో రామచంద్ర , సి,యంఓ, చంద్రశేఖర్‌లుమండలవిద్యాశాఖఅధికారులులక్ష్మీదేవి తిప్పేస్వామి జెడ్పిహెచ్ ఎస్ అనిమల్ దొడ్డి ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయుడు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ పదవీ విరమణ

### ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన కమ్మన్న



**అనంతపురం జనవరి 31 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ శనివారం పదవీ విరమణ చేశారు.ఆ స్థానంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిప్యూటీ లైబ్రేరియన్ గా పనిచేస్తున్న పి. కమ్మన్న ఎఫ్.ఏ.సిగా భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ కమ్మన్నకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, రాజు,రవికుమార్ నాయుడు, జయరాం, శ్రీనివాసులు, రామంజినమ్మ, గోవిందు, వీర నారాయణ రెడ్డి, కిష్ట, ఖాజా మొద్దిన్, బుల్లె శంకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నాగుల కట్ట పునర్ నిర్మాణం కొరకు విరాళం

### విరాళం ప్రకటించిన వైసీపీ నేత డా. బత్తల హరిప్రసాద్

**కదిరి, జనవరి 31(మనంన్యూస్):** కదిరి నియోజకవర్గం: కుమ్మరవడ్లపల్లి నందు ఇండస్ట్రియల్ నందు పురాతనమైన వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన నాగుల కట్టనీ పునర్ నిర్మాణం కొరకు డా. బత్తల హరిప్రసాద్, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ ఈసి) 2,00,000/- రెండు లక్షల రూపాయలు నగదును, వారి తండ్రి మాజీ సర్పంచ్.బత్తల వెంకటరమణ చేత శనివారంనిర్మాణ పనులను చేస్తున్న టాక్టర్ సిన కి అందజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల వైస్.ఎంపీపీ .ఆదినారాయణ, కాంట్రాక్టర్. బాబా, బిల్డరు నారాయణ, నాయుడు, బిల్డరు సిన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# జగన్ హయాంలో అన్నీ కల్తీలే...

- బడుగు, బలహీన వర్గాల మనోభావాలతో ఆడుకున్న వ్యక్తి జగన్ రెడ్డి - జగన్ పార్టీకి ఎప్పుడో ప్రజలు పాడికట్టి శవయాత్ర చేశారు
- పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టిన జగన్ అధికారంలోకి రాలేడు - పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత



**గోరంట్ల జనవరి 31 మనం న్యూస్ :** జగన్ హయాంలో అన్నీ కల్తీలే బలహీన వర్గాల మనోభావాలతో ఆడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి సవిత విమర్శించారు.శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్లలో నిర్వహించిన సామాజిక భద్రత పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో 15 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం 119 ఇంటి పట్టాలను పంపిణీ చేసి, ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు.మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల మందికి రూ.2717 కోట్లు, జిల్లా వ్యాప్తంగా 2,63,000 మందికి రూ.115 కోట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 40,000 మందికి రూ.17 కోట్లు, గోరంట్ల మండలంలో 11,000 మందికి రూ.4.29 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వడిగేపల్లి పంచాయతీలో 462 మందికి సుమారు రూ.20 లక్షలు పింఛన్ల రూపంలో అందజేస్తున్నామని చెప్పారు.అదేవిధంగా వడిగేపల్లి పంచాయతీ లో ఇప్పటికే రూ.50 లక్షలతో ఓహెచ్ఎస్ ఆర్ ట్యాంకు, రూ.43 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని, రూ.21 లక్షలతో సిరి కల్చర్, గోకులం షెడ్ల నిర్మాణం పూర్తయ్యిందని తెలిపారు.దీపం2 పథకం కింద 1240 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని చెప్పారు.అన్నదాత సుఖీభవ పథకం కింద 529 మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.27 లక్షలు జమ చేశామని, తల్లికి వందనం పథకం కింద పంచాయతీలోని268మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో రూ.47 లక్షలు జమ చేశామని తెలిపారు. త్వరలో రూ.31 లక్షలతో గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తామని వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ , రాష్ట్ర ప్రజలను రెచ్చ గొట్టే వ్యాఖ్యలతో జగన్ అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. కల్తీ గురించి జగన్ మాట్లాడడం విడ్డూరమని, ఏ విషయంలో ఆయన కల్తీ చేయలేదో చెప్పాలని నిలదీశారు. జగన్ తన ఉనికికోసం, చిల్లర రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు పెట్టే శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాదయాత్రకు వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి పాలనాలో ప్రతి విషయంలోను కల్తీ జరిగిందని బడుగు బలహీన వర్గాల మనోభావాలు ఆడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని జగన్ రెడ్డి పాదయాత్ర కాదు ,పొర్లు దండాలు పెట్టిన అధికారంలోకి రాలేరని మంత్రి సవిత విమర్శించారు. గత 19 నెలల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా తెలుసని,చంద్రబాబు నాయుడు అపర భగీరథుడని కొనియాడారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో ఆనంద రావు మండల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# సిటిఓ ఆఫీసర్ జీవనజ్యోతికి అభినందనల వెల్లు వలు...

**గోరంట్ల జనవరి 31 మనం న్యూస్ :** గోరంట్ల మండలం మల్లా పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవాంగం శ్రీనివాసులు కోమల దంపతులు పెద్ద కూతురు జీవనజ్యోతి ఒకటో తరగతి నుండి ఆరవ తరగతి వరకు గోరంట్లలో విద్యను అభ్యసించి ఆ తర్వాత గుడివాడ కేకేఆర్ పాఠశాలలో చదివినది ఇంత హైదరాబాద్ చైతన్య కాలేజీలో... హైదరాబాద్ జేఎన్టీయూ బీటెక్ చేశారు. తదనంతరం సివిల్ సివిల్స్ పరీక్షల కోసం ఢిల్లీలో శిక్షణ తీసుకున్నారు. ఈ క్రమంలోనే గ్రూప్ వన్ పరీక్షలు జీవనజ్యోతి రాశారు. శుక్రవారం



విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో జీవనజ్యోతి కమర్షియల్ ఆఫీసర్ గా (సిటిఓ ) పోస్టు సంపాదించారు. కష్టానికి తగిన ఫలితం లభించినందుకు జీవనజ్యోతి తల్లిదండ్రులు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు బంధుమిత్రులు తోటి ఉపాధ్యాయులు జీవనజ్యోతి ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపారు. జీవనజ్యోతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ ఉద్యోగం నియమితులైన సందర్భంగా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ ఎక్స్ కో ఆప్షన్ నెంబర్ అజంతుల్లా ఎస్టి ఎస్సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్ వార్డు నెంబర్ నాగరాజు దేవాంగం శ్రీనివాసులు ఇంటికి వెళ్లిజీవనజ్యోతిని ఘనంగా శాలువాతో సన్మానించిదైరీ తో ఇచ్చి సన్మానించారు

# తెదేపా నేతల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత పరామర్శ



**చెన్నేకొత్తపల్లి జనవరి 31 మనం న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించారు. మేడాపురం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పసల అద్దాల కొండన్న ధర్మవరం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత గ్రామానికి వెళ్లి కొండన్నభౌతిక ఖాయానికి తెలుగుదేశం పార్టీ జెండాతో, పూల మాలలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామంలోని బావుల దగ్గర నివసిస్తున్న పసల కొండన్న గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు గత నెలలో అనారోగ్యంతో మరణించిన నీరుగంటి తిరుపాలప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. అనంతరం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నామాల గ్రామానికి చెందిన పాళ్యంరామమూర్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# సజావుగా హలుకూరు చింతఫలాసాయం బహిరంగ వేలం పాట

### - పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ

**అమరాపురం, జనవరి 31,మనం న్యూస్:** అమరాపురం మండలం, హలు కూరు పంచాయతీ పరిధిలోని చింత ఫలాసాయం బహిరంగ వేలం పాట సజావుగా జరిగిందని పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ తెలిపారు.ఎంపీడీఓ డి. రామారావు, డెప్యూటీ ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ వారి ఆదేశాల మేరకు పంచాయతీ కేంద్రమైన హలు కూరు గ్రామ సచివాలయంలో శనివారం స్థానిక సర్పంచ్ హనుమక్క అధ్యక్షతన జరిగిన బహిరంగ వేలం పాటలోహలకూరు చింత తోపు రూ.43 వేలుకు కేంచమ్మ, ఉదగూరు చింత తోపుకు రూ.31వేలు లింగన్న లు వేలం పాటలో దక్కించు కున్నట్లుకార్యదర్శి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగమ్మ ప్రకాష్,వేలం పాటదారులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేడు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం




**చెన్నేకొత్తపల్లి జనవరి 31 మనంన్యూస్** : మండల కేంద్రము జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1986– 1987వ సంవత్సరము పదవ తరగతి విద్యను అభ్య సించిన పూర్వ విద్యార్థులు నేడు అపూర్వ కలయిక కార్యక్రమం నిర్వహి చనున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## వాడ వాడల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**హిందూపురం జనవరి 31 (మనంన్యూస్)** : పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం హిందూపురం పట్టణంలోని 3 వార్డ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ సాబ్ మరియు మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ చేతులు మీదుగా ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్ ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు కమిటీ డైరెక్టర్ డైమండ్ బాబా, మైనార్టీ ప్రెసిడెంట్ అన్వర్ ,మూడో వార్డ్ ఇన్చార్జిలు భాష,వార్డ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, రాజప్ప, ఆదిల్ ,ఖాన్,అమీన్,ఫాజిల్ , సమీయుల్లా,శిక్షావలి, ఇలియాస్, మరదల్ రఫీక్ ,అహ్మద్ నగర్ షబ్బీర్ ,షబ్బీర్,నాలుగో వార్డ్ సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో 4 వార్డు ప్రెసిడెంట్ ఎం డీ షరీఫ్,సీనియర్ నాయకులు జాహంగీర్ భాష ,అసెంబ్లీ సెక్రెటరీ బీసీ సెల్ బి ఎన్ మూర్తి టౌన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ మైనార్టీ సెల్ కలీం ,సీనియర్ నాయ కురాలు లీలమ్మ, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**హిందూపురం జనవరి 31 (మనంన్యూస్)**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ( వాయిస్ మరియు నాన్ వాయిస్) కోర్సును ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి నాయుడు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పది, ఇంటర్, మరియు డిగ్రీ పాస్ లేదా ఫెయిల్, ఆ పైన చదివిన నిరు ద్యోగ యువతీ యువకులు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులన్నారు. కోర్స్ తో పాటు కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్ పైన శిక్షణనిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్ జిరాక్స్ కాపీ తో పాటు మొబైల్ నెంబర్ను కలిగి ఉండాలి. కోర్సు మూడు నెలలు ఉంటుందని, శిక్షణ అనంతరం మంచి ఉద్యో గాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ శివప్రసాద్ ను 9676706976 నెంబర్ లో సంప్రదించాలన్నారు.




## లక్ష్మీబాయి కుటుంబాన్ని పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేసిన తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం జనవరి 31మనంన్యూస్** : మండలం చాపిరి తండాకు చెందిన లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ,కళ్యాణదుర్గంవైఎస్సార్సీపీసమన్వయకర్త తలారి రంగయ్య వైఎస్సార్సీపీతీవ్ర విచారం వ్యక్తం చేశారు.శనివారం బాధిత కుటుంబాన్ని ఆయన స్వయంగా పరామర్శించి,వారి తల్లిదండ్రులను,కుటుంబ సభ్యులను ఓదార్చారు. యువతి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ అవసరాల నిమిత్తం రూ. 50,000/- నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. కష్టకాలంలో లక్ష్మీబాయి కుటుంబానికి అండగా ఉంటామని తలారి రంగయ్య తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, బ్రహ్మసముద్రం కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, శెట్టూరు కన్వీనర్మీహనుమంతరాయుడు,వికలాంగులవిభాగం అధ్యక్షులు పాతలింగ పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తండా ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**అమడగూరు,జనవరి 31 మనంన్యూస్** : ప్రతి ఒక్కరూ పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ రామనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని జవకల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రామ్నాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అలాగే అంటరానితనాన్ని కుల వివక్షతను రూపుమాపి అందరూ సమానంగా జీవించాలని గ్రామ ప్రజలకు సూచించారు.సమాజంలో అందరూ సమానమేనని నిమ్న జాతుల వారిని కించపరచడం లేదా వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని అర్హులకు పథకాలు అందేలా పోరాడాలని పిలుపునిచ్చారు.ఎస్సీ ఎస్టీల రక్షణ, మరియు అంటరానితనం నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రతినెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు అవహగాహన కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ లోక్ నాథ్ రెడ్డి,ఈఓపి ఆర్డి,హౌసింగ్ ఏ ఈ శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ గౌడ్, అంగన్వాడీ సూపర్ వైజర్ గంగాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్న స్వామి లడ్డు మీద నీచమైన విషయ ప్రచారం చేయడం మానుకోండి



**హిందూపురం జనవరి 31 (మనంన్యూస్)**: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల వెంకన్న స్వామి లడ్డు మీద నీచమైన విషయ ప్రచారం, వారి దివ్య ప్రసాదమైనటువంటి లడ్డు తయారీపైన కూటమి ప్రభుత్వం విష ప్రచారాన్ని చేస్తూ అనవసరంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద బురద చల్లె ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.మొన్నటి రోజు సీబీఐ చార్జిషీట్లో లడ్డు తయారీకి ఎటువంటి తప్పుడు పదార్థాలు వాడ లేదని, లడ్డు ప్రసాదం యథావిధిగా మంచి పదార్థాలతోనే తయారయిం దని తేల్చి చెప్పింది.ఈ సందర్భంగా, హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జి దీపికా వేణురెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని శ్రీ పేట వెంకటరమణ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పార్టీ కార్యాల యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఎటువంటి ఆధారాలు లేనటువంటి తిరుమల వెంకన్న స్వామి లడ్డు మీద నీచమైన విషయ ప్రచారం చేసిందని సిబిఐఇచ్చినచార్జిషీట్లో లడ్డు ప్రసాదం మంచి పదార్థాలు తోనే తయారయిందని తేల్చి చెప్పగానే కూటమి ప్రభుత్వ పెద్దలకు గట్టి షాక్ తగిలిందని, వైసిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఏ తప్పు చేసే వ్యక్తి కాదని ఆయన మీద అనవసరంగాదుష్ప్రచారాన్నిఆపిఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌలూ రు మధుమతి రెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లాల నియోజకవర్గాల అనుబంధ విభాగ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ నేతల సంస్కారానికి అంబటి రాంబాబు వ్యాఖ్యలే నిదర్శనం

– అంబటి దూషణలపై అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం – సీఎం చంద్రబాబుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

**అనంతపురం. జనవరి 31 మనం న్యూస్ ప్రతినిధి** :



వైసీపీ నేతల సంస్కారానికి ఆపార్టీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబును తీవ్రంగా దూషించడంపై దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు కాస్తయినా సభ్యతగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. అంబటి రాంబాబు గతంలో కూడా అనేక వివాదస్పద వ్యాఖ్యలు చేశారని, ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఆయన ఇంకా మారలేద న్నారు.ముఖ్యమంత్రియన్నకనీస గౌరవం లేకుండా ఇష్టారాజ్యాంగ మాట్లాడడం సహించరానిదన్నారు. ఇప్పటికైనాఅంబటిరాంబాబు సీఎం చంద్రబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి డిమాండ్ చేశారు. లేదంటే టీడీపీ శ్రేణులుగా తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పోలీసులు కూడా ఆయన చేసిన వ్యాఖ్యలపై సుమోటాగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డిమాండ్ చేశారు.

## వీధిపాలు అవుతున్న బాల్యం పట్ల సమాజంలో తల్లిదండ్రులు అవగాహన కలిగివుండాలి

జనవరి 31న వీధిబాలల దినోత్సవంలో సంచార జాతుల కాలనీలో చైతన్య కార్యక్రమం



**హిందూపురం జనవరి 31 (మనం న్యూస్)** : వీధిబాలల దినోత్సవం జనవరి 31న జరుపుకు ంటున్న సందర్భంగా నిరాశ్రయులైన మరియు వీధుల్లో నివసిస్తున్న పిల్లల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు వారికి విద్య, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలనే అవగాహనతో జరుపుకుంటామని న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా అదనపు న్యాయమూర్తి కంపెల్ల శైలజ ఆదేశాల మేరకు న్యాయవాది రామాంజనమ్మ, పియల్వీలు మార్గదర్శి మాళప్ప, చంద్రకాంత్ పేర్కొన్నారు.శనివారం మునిసిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు పరిధిలోని ఆటోనగర్ సమీపాన భగీరథి దేవాలయం వెనకాల గుడారాలు వేసుకొని జీవనం సాగిస్తున్న 20 కుటుంబాల జనాలకు, చిన్నారులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన చిన్నారుల సమస్యలపై దృష్టి సారించి వారి ఆశయాలు, భవిష్యత్తుకు భరోసా కల్పించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. వీధిపాలు అవుతున్న బాల్యం పట్ల సమాజంలో అవగాహన పెంచడం, వారి హక్కులను గుర్తించడం, మరియు వారికి కావాల్సిన ఆశ్రయం, విద్య, పోషకాహారాన్ని కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.వీధిబాలలు సరైన వసతి, విద్య, వైద్యం లేకపోవడం మరియు దోపిడీ, దుర్వినియోగానికి గురవడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. చిన్నారుల హక్కులను పరిరక్షించడం, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం, మరియు సామాజిక భద్రత కల్పించడం అందరి బాధ్యత అని అన్నారు. పిల్లలను చులకనగా చూడకుండా, ఆదరించి, వారికి ఉన్నతమైన భవిష్యత్తును అందించేలా సహాయపడటం. సమాజంలో ప్రతి బిడ్డకూ రక్షణ కల్పించడం, వారికి మంచి జీవితాన్ని ఇవ్వడం బాధ్యతాయుతమైన పౌరులుగా పెంచడం అందరి బాధ్యత, కర్తవ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లాయర్లు,పి.ఎల్. వీలు లోక్ అదాలత్ సిబ్బంది 13వ వార్డు పేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గం జనవరి 31 మనంన్యూస్ : పట్టణంలోని వెలసిన శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం కన్నుల పండువగా సాగాయి. ఈ బ్రహ్మోత్సవాలకు మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ తలారి రంగయ్య హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయం వద్దకు చేరుకున్న తలారి రంగయ్యకు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు తలారి రంగయ్యకు వేద ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలను అందజేశారు స్వామివారి కృపతో అందరూ బాగుండాలని ఈ సందర్భంగా రంగయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.



# పింఛన్ పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ తలారిగౌతమి సోమశేఖర్



కళ్యాణదుర్గం జనవరి 31 మనంన్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడుఎంతో ప్రతిష్టాత్మకంగాతీసుకున్న, ఎన్టీఆర్ భరోసా పెన్షన్.కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే, ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆదేశాలతోప్రతి ఇంటింటికి పెన్షన్ ని మున్సిపల్ చైర్మన్ శ్రీమతి శ్రీతలారి గౌతమి సోమశేఖర్ 15వ వార్డు నందు పెన్షన్ దారులకు పెన్షన్ అందజేయ చేశారు, పెన్షన్ దారులు ఒకరోజు ముందుగానే పెన్షన్ అందడంతో ఇది మంచి ప్రభుత్వం అని తమ ఆనందాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డ్ అధ్యక్షుడు సూగేపల్లి నరేష్, ఉపాధ్యక్షుడు తలారి రమేష్, మాజీడీలర్లు దాసరి వెంకటేశులు, బసవరాజు డీలర్లు పొగాకుల మోహన్, రాము, పూజారి రాగూర్, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది...

# పారదర్శకంగా అక్రిడిటేషన్ల ప్రక్రియ..

**-శ్రీ సత్యసాయి కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు జర్నలిస్టుల ఘన సత్కారం**

పుట్టపర్తి జనవరి 31 మనంన్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు సత్య సాయి జిల్లా జర్నలిస్ట్ ల తరుపున అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . శనివారం సాయంత్రం కమిటీ సభ్యులు ఐ న్యూస్ శివ రామకృష్ణ , పుట్టపర్తి సమాచార్ ఎడిటర్ గోగుల చక్రపాణి ,సంతోష్ రెడ్డి కొప్పెర్ల వెంకటసుబ్బయ్య,ఎద్దుల సంతోష్ రెడ్డిశంకరప్పలు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సత్కరించారు.సమర్థవంతమైన నిర్ణయంపై హర్షంచాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ల అంశాన్ని ప్రభుత్వ ఆదేశాలతో కలెక్టర్ ప్రత్యేక చొరవతో పరిష్కరించడంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సమావేశం ముగిసిన అనంతరం, కలెక్టర్‌కు శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు



# వాహనదారులకు హెల్మెట్ పంపిణీ చేసిన రూరల్ సీఐ వెంకటరమణ




డి. హీరేహాళ్ జనవరి 31మనంన్యూస్ : రూరల్ సీఐ వెంకటరమణ చేతులమీదుగా40 మంది వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం సీఐ వెంకట రమణ మాట్లాడుతూ రోడ్డు భద్రతల వారోత్సవాల్లో భాగంగా ప్రజలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు కావున ప్రతి ఒక్కరూ సీటు బెల్టు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఆయన తెలియజేశారు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతల నియమాలను పాటించాలని సూచించారు రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు అనంతరం మానవ



హారాలు చేపట్టి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డిపోలీస్‌సిబ్బందినాయకులు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు మాజీ మండల కన్వీనర్ మకాశి వెంకటేశులు మీసేవ మా రెన్న సోమలాపురం బసవరాజు రామకృష్ణ సెట్టూరు విజయ్ వాహనదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణ చెప్పాలి

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్**

గుత్తి జనవరి 31 (మనంన్యూస్): చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.గుంతకల్ పట్టణంలోని రాజేంద్రనగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి పాపప్రక్షాలన చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్డీఏ కూటమి నాయకులు వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనే కుట్రకు తెరలేపారని ఆరోపించారు.తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వాడారంటూ వైఎస్సార్‌సీపీ పాలనపై తప్పుడు ప్రచారం చేశారని, దీనివల్ల కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి, తిరుమల లడ్డూలలో ఎలాంటి కల్తీ జరగలేదని స్పష్టం చేసిందని గుర్తుచేశారు.రాజకీయంగా ఎదుర్కోలేక వైఎస్ జగన్‌పై వ్యక్తిగత దాడులు చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఈ డ్రామాకు పాల్పడ్డారని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం దేవుడిని కూడా వాడుకోవడం అత్యంత ఖండనీయమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో ఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని తెలిపారు.ఇప్పటికీ లడ్డూ కల్తీ జరిగిందంటూ రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ తిరుమల శ్రీవారిని రాజకీయాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. దేవుడంటే నిజంగా భయం, భక్తి



ఉంటే ఇలాంటి క్షుద్ర రాజకీయాలు చేసేవారు కాదని చంద్రబాబుపై విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తాము చేసిన తప్పులను గ్రహించి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు తెలుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులుడిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీసభ్యులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పేదలసేవలో ముందస్తు పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**పాల్గొన్న పట్టణ టీడీపీ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, లబ్ధిదారులు**

కదిరి, జనవరి 31(మనంన్యూస్): పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని కదిరి పట్టణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.కదిరి ఎమ్మెల్యే కందికుంట ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ వార్డుల నుంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పెన్షన్లు స్వీకరించారు. అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం సమయానికి అందేలా సామాజిక సేవా దృక్పథంతో ఈ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుల ఇంటి ఇంటికీ వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. వారి సమస్యలు తెలుసుకుంటూ ధైర్యం చెప్పడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. పేదల పట్ల చూపుతున్న మానవతా దృక్పథాన్ని స్థానికులు ప్రశంసించారు. ఈ సందర్భంగా డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ "పేదల ఆశీర్వాదాలే మా బలం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేస్తున్నాం. ప్రతి ఇంటికీ సంక్షేమం చేరే వరకు మా సేవలు ఆగవు" అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ కైఫ్, సామాజిక కార్యకర్తలు బిల్లు దాదా, పీర్ సిరాజ్, రాయుడు, చాంద్ బాషా, మహబూబ్ పీర్ తదితరులు పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం క్రమబద్ధంగా జరిగింది.ఇమ్రాన్ కైఫ్ మాట్లాడుతూ "పెన్షన్‌వంటిసహాయాలు వృద్ధులకు జీవనాధారం. వారికి గౌరవంతో, ఇబ్బందులు లేకుండా సాయం



అందించడమే మా బాధ్యత" అన్నారు.లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, "సమయానికి పెన్షన్ అందడం వల్ల ఆర్థిక ఊరట లభిస్తోంది. మా సమస్యలను గుర్తించి సహాయం చేస్తున్న నిర్వాహకులకుకృతజ్ఞతలు" అని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల వివరాలు పరిశీలించి, పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం ముగిసింది. స్థానికులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వాన్ని అభినందించి, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# టీడీపీ నాయకుడి వ్యవసాయ తోటకు నిప్పు



**– కాలి బూడిదైన...500 మామిడి, నేరేడు, టెంకాయ చెట్లు – ఆందోళనలో అన్నదాత**

కుందుర్పి , జనవరి 31,మనం న్యూస్ ; మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మలయనూరు గ్రామ ఓ రైతు, టిడిపి నాయకులు, వ్యవసాయ తోటపొలంలో శుక్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన సంఘటనపైన చోటు చేసుకుంది.ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో 500 మామిడి, నేరేడు, కొబ్బరి, పచ్చని చెట్లు అగ్నిహుతికికాలి బూడిదయింది. ఔ ఘటన పైన బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఇలా. నియోజకవర్గంలోని ,కుందుర్పి మండలం, మలయనూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, ప్రస్తుత ప్రభుత్వ స్టోర్ డీలర్ ,బోయ రాజ్ కుమార్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన, సర్వే నెంబర్ 337-1లో, 6 ఎకరాలలో మామిడి, అల్లనేరేడు , టెంకాయ చెట్లు నాటి సంరక్షిస్తున్నాడు. గ్రామంలో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా సేద్యం చేసుకొంటున్నాడు.కష్టపడుతూ వ్యవసాయం చేసుకొంటున్న టీడీపీ నాయకుడు, వృద్ధిలోకి రావడాన్ని జీర్ణించుకోలేని. మలయనూరు గ్రామానికి చెందిన, కొంతమంది అరాచక శక్తులు ఈనెల 30న శుక్రవారం రాత్రి, సుమారు 8 గంటల సమయంలో ఆయన, తోటకు నిప్పు పెట్టి, పచ్చని చెట్లను కాల్చుతూ పైశాచిక ఆనందాన్ని అనుభవించారు. ఎంతో కష్టపడి పెంచిన, రెండు సంవత్సరాల వయసు గల పచ్చని చెట్లు ఈ సంఘటనలో కాలి బూడిదయ్యాయి. 150 మామిడి, 200 అల్లనేరేడు మరియు 150 టెంకాయ చెట్లు కాలిపోయాయి. తద్వారా అప్పులు చేసి చెట్లను సంరక్షించుకుంటున్న రాజ్ కుమార్ తన, కాలిపోయిన చెట్లను చూసి తట్టుకోలేక కన్నీళ్లు పెట్టుకుంటున్నాడు.ఈ ఘటనసామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తోంది. టీడీపీ కార్యకర్తల ఆదాయవనరులను, దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో రెచ్చిపోతున్న ఇలాంటి అరాచక శక్తులపైన , ఇప్పటికైనా అనంతపురం జిల్లా పోలీస్ సూపరిటెండెంట్ యస్.పి, అధికారులు, చట్టారీత్యా తగు చర్యలు తీసుకొని.. పచ్చని చెట్లపై దాడులు చేసే, విష సంస్కృతిని అరికట్టాలని, బాధిత రైతు రాజ్ కుమార్ వేడుకొంటున్నాడు.



# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం.. ఎమ్మెల్యే అమిలినేని

- ఇళ్ల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే - లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం కంబాదూర్ జనవరి 31 మనంన్యూస్ :** పేదలకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే ఒక రోజు ముందుగానే లబ్దిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లను ఒక పండుగలాగా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. శనివారంకంబదూరు మండలం ములకనూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మండల టీడీపీ నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొనగ గ్రామస్థులు, టీడీపీ నాయకులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు..గ్రామంలోని దుర్గమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి కొండ మీద ఉన్న తిమ్మప్ప స్వామి దేవాలం చేరుకుని అక్కడ కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు..గ్రామంలో నూతనంగా 30 లక్షల రూపాయలతో మంజూరైన సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు భూమిపూజ చేసారు..ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అంబెడ్కర్ విగ్రహాన్ని స్వంత నిధులతో ఏర్పాటు చేయగా నేడు భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ గారి విగ్రహాన్ని స్థానిక మండల నాయకులతో కలసి ఆవిష్కరించడం జరిగింది..ఈ సందర్భంగా ప్రతి గ్రామం కూడా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపడు తున్నామని, మన ప్రాంతంలో పెళ్లిళ్లు చేయాలంటే సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతూ స్థానికంగా ఉన్న ఆలయాల వద్ద చేతున్నారని తిమ్మప్ప స్వామి ఆలయం వద్ద ఏడాదికి 200కు పైగా పెళ్లిళ్లు చేస్తున్నారని గ్రామస్థుల కోరిక మేరకు కొండమీద ఆలయం వద్ద కల్యాణ మంటపం నిర్మాణం ఎలా చేయాలి అనే విషయం ఆలోచించి వారంలోగా నిర్ణయిస్తామని తెలిపారు. పేదలకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే ఒక రోజు ముందుగానే లబ్దిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లను ఒక పండుగలాగా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. శనివారం కంబదూరు మండలం ములకనూరు గ్రామంలోరాష్ట్రముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మండల టీడీపీ నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొనగ గ్రామస్థులు, టీడీపీ నాయకులు పూలవర్షంతోఘనస్వాగతం పలికారు..గ్రామంలోని దుర్గమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి కొండ మీద ఉన్న తిమ్మప్ప స్వామి దేవాలం చేరుకుని అక్కడ కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు.. గ్రామంలో నూతనంగా 30 లక్షల రూపాయలతో మంజూరైన సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు భూమిపూజ చేసారు..ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అంబెడ్కర్ విగ్రహాన్ని స్వంత నిధులతో ఏర్పాటు చేయగా నేడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహాన్ని స్థానిక మండల నాయకులతో కలసి ఆవిష్కరించడం జరిగింది..ఈ సందర్భంగా ప్రతి గ్రామం కూడా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపడుతున్నామని,అలాగే ఇప్పటి వరకు ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వలేదని నేడు ఆ పరిస్థితి లేకుండా అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు కూడా అందజేశామని, మన ప్రాంతంలో పెళ్లిళ్లు చేయాలంటేసరైనవసతులులేక ఇబ్బందులు పడుతూ స్థానికంగా ఉన్న ఆలయాల వద్ద చేతున్నారని తిమ్మప్ప స్వామి ఆలయం వద్ద ఏడాదికి 200కు పైగా పెళ్లిళ్లు చేస్తున్నారని గ్రామస్థుల కోరిక మేరకు కొండమీద ఆలయం వద్ద కల్యాణ మంటపం నిర్మాణం ఎలా చేయాలి అనే విషయం ఆలోచించి వారంలోగా నిర్ణయిస్తామని తెలిపారు..



## రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం...

## సురక్షితంగా గమ్యాన్ని చేరుకుందాం

సిఐ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ - సిఐ వెంకటరమణ



**కణేకల్ జనవరి 31 మనంన్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ సూచించారు. శనివారం సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది, ప్రజలతో కలిసి భారీ బైక్ ర్యాలీతో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టి రోడ్డు భద్రత నిబంధనలపైఅవగాహనకల్పించారు. ఈ సందర్భంగా సిఐ మీడియాతో మాట్లాడుతూ వాహనదారులు సీట్ బెల్ట్ లు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. మద్యం తాగి నియమాలుఉల్లంఘించివాహనాలునడిపిప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు.



## నాగులగుడ్డం తండాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

## ప్రజలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం

పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ చౌదరి

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ



**సింగనమల జనవరి 31 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల మండలం నాగుల గుడ్డం తండాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ చౌదరి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పేదలు, వృద్ధులు, వికలాంగులు, విధవలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామస్తుల నుంచి పలు వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి  పౌరుడు మానవ హక్కులపై అవగాహన ఏర్పరచుకోవాలి

మానవ హక్కుల దినోత్సవంలో తహసిల్దార్ శ్రీధర్

**గుడిబండ జనవరి 31 మనంన్యూస్ :** భారతరాజ్యాంగంకల్పించినహక్కులు బాధ్య తలను ప్రతి ఒక్క పౌరు డుతెలుసుకోవాలని మానవ హక్కుల పై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన ఏర్పరచుకోవాలని గుడిబండ తహసిల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని శంకరగల్లు గ్రామంలో ని దళిత వాడలోని బాబాసాహెబ్ భారత రాజ్యాంగ నిర్మాత. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాధ్యతలు .సమానత్వం .సామాజిక న్యాయం. సమాజంలో సమాన గౌరవం. వంటి విలువలను ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరచుకొని వాటిని తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. పౌర హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్కడైనా పౌర హక్కులకు ఉల్లంఘన జరిగినప్పుడు ప్రజలు భయపడకుండా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు మరియు బడుగు బలహీన వర్గాల హక్కులు వారికి అందవలసిన పథకాల ఫలాలను సక్రమంగా అందే విధంగా ఇటు అధికారులు అటు ప్రతినిధులు కృషి చేయాలని. ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ సేవలు అర్హులైన పేద పేదలందరికీ అందే విధంగా రెవెన్యూ శాఖ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ కక్షలకు. కార్పన్యాలకు .గొడవలకు .దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించాలని అప్పుడే ప్రజల మధ్య సోదర భావం ఏర్పడుతుందని ఇది గ్రామాల్లో ప్రశాంత వాతావరణ నెలకొనడానికి ఎంతో ఆస్కారం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని సమస్యలను మరియు మౌలిక సదుపాయాలను దళితులను



ముఖ్యంగా దళిత మహిళలను అడిగి తెలుసుకున్నారు. పౌర హక్కుల పై అవగాహన పెంపొందించి సమానత్వం మరియు సమన్యాయం తో కూడిన సమ సమాజ నిర్మాణానికి కృషి చేయడానికి ఇటువంటికార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ జయమ్మ తనయుడు నరేంద్రబాబు. మాజీ సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ బాదిపల్లప్ప. వీఆర్వో ఫయాజ్ భాష. అంగన్వాడి వర్కర్ త్రివేణి. వివో ఆనిమేటర్ రాజన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడి భార్యకి నివాళి అర్పించిన

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్ జనవరి 31 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యుడు తలారి చంద్రప్ప భార్య లక్ష్మీదేవి అనారోగ్యంతో నేడు స్వర్గస్థులయ్యారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ సీనియర్ నాయకులతో కలసి వారి ఇంటికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం తలారి చంద్రప్పను పరమార్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు

## ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించండి

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం టౌన్ జనవరి 31 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని రెవెన్యూ డివిజన్ అధికారి వసంత బాబు డీఎస్పీ రవిబాబు, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, రూరల్ సీఐ నీలకంఠేశ్వర్, ఎక్సయిజ్ సీఐ సునీల్ లు ఉత్తమ అధికారులుగా జిల్లా కలెక్టర్ నుంచి గణతంత్ర దినోత్సవం రోజున అవార్డులు తీసుకున్న సందర్భంగా నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు



## అంగరంగ వైభవంగా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ఎమ్మెల్యేకి, టీడీపీ నాయకులకు మహిళలు కలశాలతో, గ్రామస్థులు పూలవర్షంతో ఘన స్వాగతం



**సెట్టూరు జనవరి 31 మనంన్యూస్ :** ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి అనుచరుడు, రేనాటి విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అని అలాంటి వీరుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ నాయకులు పాల్గొనగ గ్రామంలోని మహిళలు కలశాలతో ఘన స్వాగతం పలికగా గ్రామంలో ఊరేగింపుగా ఓబన్న విగ్రహం వరకు వెళ్లి కలశాలు సమర్పించగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

## ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏపీపీఎస్సీ చైర్మన్ సి.శశిధర్



**అనంతపురం, జనవరి 31 మనంన్యూస్ ప్రతినిధి :** ఏపీపీఎస్సీ వారు వివిధ నోటిఫికేషన్లకు సంబంధించి శనివారం పరీక్షలు నిర్వహించారు. అనంతపురం నగరంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని ఏపీపీఎస్సీ చైర్మన్ సి.శశిధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ ప్రక్రియను పర్యవేక్షించి, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను ఏపీపీఎస్సీ చైర్మన్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.ఏపీపీఎస్సీ పరీక్ష అనంతరం జవాబు పత్రాలను కలెక్టరేట్ నుంచి విజయవాడ ఏపీపీఎస్సీ కార్యాలయానికి తరలించడం జరిగింది. కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సిబ్బంది నవీన్, షఫీ, పాల్గొన్నారు.

## ఇంటింటికి పెన్షన్లు పంపిణీ

అట్టే రామాంజనేయులు

**సింగనమల జనవరి 31 మనంన్యూస్ :** సింగనమల మండలం శోధనపల్లె గ్రామంలో సామాజిక పింఛన్ ఇంటింటికి ఒకటవ తేదీ రాకముందే సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శోధనపల్లె గ్రామంలో వికలాంగులకు వృద్ధులకు పింఛను పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అట్టే రామాంజనేయులు గ్రామ అధ్యక్షుడు ఏకిల ఆదినారాయణ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాల్ వీరనారాయణ పంచాయతీ సెక్రెటరీ సాయి చరణ్ బోయ నరసింహులు ఎంపీటీసీ చిన్న జయన్న కూటమి నాయకులు తదితరులు పంపిణీ చేయడం జరిగింది



## సాంప్రదాయ బద్ధంగా పట్టాభి రాముడికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**కళ్యాణదుర్గం టౌన్ జనవరి 31 మనంన్యూస్ :** అంగరంగ వైభవంగా శ్రీరాముల వారి పట్టాభిషేకం స్వామి వారికి పూలు సమర్పించిన ముస్లిం సోదరులు పట్టువస్త్రాలు సమర్పించేందుకు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు కి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు కులామతాలకు అతీతంగా భక్తి శ్రద్దలతో ఆలయానికి పూలు సమర్పించిన ముస్లిం సోదరులు వచ్చే ఏడాది మరింత వైభవంగా ఉత్సవాలు నిర్వహించుకుందాం కల్తీ నెయ్యితో వైసీపీ నీచానికి ఒడిగట్టింది.. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారు హిందూ సమాజం తలదించుకునేలా స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేశారు హిందువులు అత్యంత పవిత్రంగా బావించే ఆ దేవదేవుడు, ఏడుకొండల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు అందించే ప్రసాదం లడ్డు తయారీకి ఉపయోగించే ఆవు నెయ్యిని కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీసేలా వైసీపీ నాయకులు ప్రవర్తించి నేడు అది జంతువుల కొవ్వు కాదు, కోర్టు చెప్పింది అంటూ పూకార్లు పుట్టిస్తున్నారని, గతంలో రాజశేఖర్ రెడ్డి ఏడుకొండలు కాదు మూడు కొండలే అన్నారు చివరికి ఆమాటలను దేవుడే చూసుకున్నాడు, ఆనాటి నుంచి వైసీపీ ప్రభుత్వంలో కేవలం ధర్మారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలను మాత్రమే టీటీడీ చైర్మన్, అధికారులుగా నియమించుకున్నారు అంటే ఏదో అక్కడ తప్పు చేయాలనే ఆలోచించారాని, ఇప్పటి వరకు కోర్టులు తీర్పు ఇవ్వకపోయినా వైసీపీ నాయకులు తమ తప్పులు కప్పిపుచ్చుకునేలా ఇలాంటి అపద్దాలను ప్రచారం చేసుకుంటున్నారని, మన కళ్యాణ దుర్గంలో కూడా ఒక ఆలయానికి వెళ్లి టీడీపీ తప్పుడు మాటలు చెప్పింది ఆ వెంకటేశ్వర ఆలయాన్ని శుద్ధి చేస్తాము అని వెళ్తే ఆలయ కమిటీ, భక్తులు ఒకే మాట చెప్పి పంపించారంట మీరు శుద్ధి చేసి వెళ్తే మేము తిరిగి ఆలయాన్ని శుద్ధి చేసుకోవాల్సి వస్తుంది మీరు రాకండి అని చెప్పారు అంటే మారు మూల ప్రాంతంలో ఉన్న ప్రజలు కూడా వైసీపీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి లేకుండా పోయింది ఇంతకన్నా ఇంకేమి కావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు పట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు శ్రీ పట్టాభి రాముడి పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వామి, అమ్మ వార్లకు పట్టువస్త్రాలు సమర్పించగా, ముస్లిం సోదరులు అనేక రకాల పుష్పాలతో



ఆలానికి తీసుకువచ్చి స్వామి వార్లకు అందజేశారు. పట్టాభిషేకం అనంతరం నిన్నటి రోజున ముగ్గుల పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కమిటీ సభ్యులు ఇచ్చిన మొత్తానికి తను కూడా 5 వేల రూపాయలు ఇచ్చి మొదటి మూడు బహుమతులు అందజేయగా, 5 ఏళ్ల చిన్నారికి, అంతమందిలో ఒక అబ్బాయి వేసిన ముగ్గులకు ప్రత్యేకంగా ఒక్కక్కరికి 10 వేల రూపాయలను అందజేసారు..ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆలయంలో ప్రతి రోజు స్వామి వారికి నైవేద్యం కోసం ఏడాదికి 100 కేజిల నెయ్యిని అందిస్తానని చెప్పారు. ఆలయానికి సంబంధించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి వాటిని పరిరక్షిస్తామని, ఆలయ అర్చకులకు కూడా ఆదాయం వచ్చేలాచూస్తామని, ఈ ఏడాది కంటే వచ్చే ఏడాది మరింత పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలు జరుపుకుందామని, ఇప్పటి వరకు ఆలయ కమిటీ సభ్యులు చాలా చక్కగా పనిచేశారని కితాబు ఇచ్చారు

## గ్రంథాలయానికి సాహిత్య పుస్తకాలు వితరణ

**గోరంట్ల జనవరి 31 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని గ్రంథాలయానికి గోరంట్ల మండలం తాటిమాకులపల్లికి చెందిన ఆధునిక రచయిత నరెద్దుల రాజారెడ్డి వంద సాహిత్య పుస్తకాలు వితరణ చేసారు. ఈ సందర్భంగా రచయిత నరెద్దుల రాజారెడ్డి మాట్లాడు తూ... పలువురు కవులు కవయిత్రులు రాసిన సంపుటాలు సంకలనాలు సమీక్షకు కొన్ని రాగా.... పఠనానికి కొన్ని పంపండం జరిగిందని, పుస్తక సమీక్ష అనంతరం వాటిని వృథాగా పోనీయకుండా పాఠకులను దృష్టిలో పెట్టుకొని వారు చదవడానికి వీలుగా వివిధ ప్రక్రియలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయానికి ఇవ్వడం జరిగిందని, వాటిలో అక్షర స్వరాలు, నానీలు, రమణి శతకం, సాహిత్య విమర్శ, కంద పద్యాలు, బాలగేయాలు, మణిపూసలు, మైనార్టీ కవిత్వం, రకరకాల ప్రక్రియలతో కూడిన పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచడకోసం వితరణ చేసామన్నారు. ఇంతకు ముందు కూడా ఇదే గ్రంథాలయానికి అప్పటి కమిటీ మాధ్యమంగా వంద పుస్తకాలు ఇవ్వడం జరిగిందని,చదివిన పుస్తకాలు ఇలా వితరణ చేయడం వలన పదిమందికి ఉపయోగ




పడతాయని దీనిని ఆదర్శంగా తీసుకుంటారని భావించి వంద పుస్తకాలు వితరణ చేయడం జరిగిందని రచయిత నరెద్దుల తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీధర్, కమిటీ అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఎం ఈ ఓ శ్రీరాములు, సభ్యులు బైసానిశ్రీనివాస్‌గుప్త, రమేష్ బాబు, బాషుసాహేబ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఆరా ఇగనిట్స్ ట్రస్ట్

**కళ్యాణదుర్గం టౌన్ జనవరి 31 మనంన్యూస్ :** పట్టణం లో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఆరా ఇగనిట్స్ చారిటబుల్ ట్రస్ట్ శనివారం పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై రూపొందించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను అధికారులు ఆవిష్కరించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్‌టీఓ రమేష్, డీఎస్పీ రవిబాబు, ఏఎంవీఐ జంపాల శ్రీనివాసులు, సీఐ హరినాథ్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవలనుఅభినందించారు.అనంతరంపట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పరిశీలించారు.ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం అత్యంత అవసరమని పేర్కొంటూ వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ లోకేష్, వైస్ చైర్మన్ డా. రాజేష్, సెక్రటరీ డా. సాయి శరణ్తో పాటు ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు





## రహదారి సమస్యను పరిష్కరించండి

మా ఊరికి దారి లేదు... పెన్షన్ కోసం కూడా పక్క గ్రామానికి వెళ్లాలి

**గాండ్లపెంట, జనవరి 31(మనం న్యూస్) :** ఎన్నో ఏళ్లుగా తమ గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మండలంలోని కటారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బలిజపల్లి, మాలపల్లి కి చెందిన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి రావడానికి పూర్తిగా రాకపోకలు స్తంభించిపోయాయని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదని ఆయా గ్రామాలకు చెందిన శివమ్మ, సరోజమ్మ, గోవిందమ్మ, రాములమ్మ, నజీమూన్, రజియా తదితరులు తెలియజేశారు. తమ గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో పింఛన్ ఇవ్వడానికి కూడా అధికారులు గ్రామానికి రావడం లేదన్నారు. దీంతో కాలినడకన తామే కటారుపల్లిలోని గ్రామ సచివాలయానికి వచ్చినట్లు ఇక్కడ వృద్ధులు తెలియజేశారు. మాలపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు నిహారిక మరి కొంతమంది వృద్ధులు అష్ట కష్టాలు పడి కాలి నడకన గ్రామ సచివాలయానికి చేరుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాల్సిందిగా పై గ్రామానికి చెందిన ప్రజలు కోరుతున్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ



**బొమ్మనహాల్ జనవరి 31 మనంన్యూస్ :** పింఛను పంపిణీ కార్యక్రమం లో భాగంగా మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ఇంటింటికి నేరుగా వెళ్లిఎన్టిఆర్ భరోసా పింఛన్లు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెదల ముఖం లోనవ్వు చూడాలనివారి ఆర్థిక ఇబ్బందులు గట్టెకించాలనే ఉద్దేశంతో ఎన్నికల సమయం లో తెదేపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రతి నెల పింఛన్ పంపిణీ నందు 1 వ తేదీ ఆదివారం వస్తే చాలు ఒకరోజు ముందే అర్హులైన లబ్ధిదారులకు సచివాలయం, ఇతర శాఖ అధికారులుఉదయమేతలుపు తట్టి అవ్వతాత లకు,వృధాప్య, వితంతు, దివ్యాంగులకుఆర్థికభరోసాఉండేలాపింఛన్లుపెంచామాని అన్నారు.ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే కాలవ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కొత్తపల్లి మల్లికార్జున,మహీంద్రా, ముల్లంగి నారాయణ స్వామి,ఎమ్. భాస్కర్,కేశవరెడ్డి,బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిరగంవాండ్లపల్లిలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**- రామస్వామిఆలయంలో ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం - ధ్వజస్తంబ విరాళ దాతలు గువ్వల గుట్టపల్లి నాగరత్నమ్మ వెంకటాద్రి కుటుంబ సభ్యులు**



**గోరంట్ల జనవరి 31 మనం న్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని శిరగంవాండ్లపల్లి గ్రామంలో అతి పురాతన శ్రీరామాలయంలో ఉన్న బొమ్మలు పురాతనమైన నందువల్ల. వాటిని ప్రస్తుత కాలానుగుణంగా అభివృద్ధి చేయాలన సత్సంకల్పంతో గ్రామస్తులందరూ ప్రతి కుటుంబము నుండి చెందాల రూపంలోనూ మరియు ఇతర గ్రామాల ప్రజలు విరాళాల రూపంలోనూ వచ్చిన డబ్బును ప్రోగు చేసుకొని తమిళనాడు రాష్ట్రం నుండి దివ్యమైన దేవతామూర్తులను తెప్పించి పురాతనంగా ఉన్న ఆలయాన్ని అతి సుందరంగా తమిళనాడు వారిచే రూపకల్పనలు చేశారు. ఈ ఆలయంలో దేవతమూర్తులను జనవరి 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పూజా కార్యక్రమంలోని భాగంగా శనివారంశ్రీ రామస్వామి ఆలయం వద్ద రాజగోపురం శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం గ్రామ ప్రజల మరియు రామస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు పట్టణ పురోహితులు తారనాథ శర్మ మంత్రోచ్ఛరణలతో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జిఎం సురేష్ హాజరయ్యారు. వేద మంత్రాల నడుమ జైశ్రీరామ్.. జై శ్రీరామ్ అంటూ 20 అడుగుల ధ్వజ స్తంభాన్ని పైకి లేపి ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠాపనా కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించింది. దీనికి ముందు ప్రత్యేక పూజలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. 20 అడుగుల ధ్వజ స్తంభాన్ని..... విరాళా ధాత పుట్టపర్తి మండలం గువ్వల గుట్టపల్లి కి చెందిన రత్నమ్మ వెంకటాద్రి మరియు కుటుంబ సభ్యులుప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు తారానాథ శర్మ ధ్వజస్తంభ విశిష్టతను తెలియజేస్తూ... ప్రతి హిందూ దేవాలయంలో ప్రధాన గోపురం దాటి లోపలికి అడుగుపెట్టగానే మనకు మొదట దర్శనమిచ్చేది 'ధ్వజ స్తంభం'అని, ఆలయ నిర్మాణంలో అత్యంత పవిత్రమైన ప్రక్రియ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన అని,ధ్వజస్తంభం ఆలయ హృదయంగా భావించబడుతుందని, మరియు గర్భాలయానికి ఎదురుగా, ప్రధాన గోపురం లోపల ఏర్పాటు చేస్తారని, ఈ ధ్వజస్తంభం సాధారణంగా టేకు, దేవదారు వంటి చెక్కతో లేదా రాతితో చేసి, వెండి, బంగారం వంటి లోహ తొడుగులతో అలంకరణలతో చేస్తారని,ఇది మూలవిరాట్టు విగ్రహ ప్రతిష్ఠతో సమానంగా పరిగణించబడుతుందని,దీపారాధనలు, నైవేద్యం వంటి ఉపచారాలు ధ్వజస్తంభానికి కూడా చేయాలని,దేవాలయాలలో నిర్మలమైన వాతావరణం, భగవద్ధ్యానం వంటివి మానసిక ప్రశాంతత కలిగిస్తాయని,ఆలయంలో మూలవిరాట్టు ఎంత ముఖ్యమో ధ్వజస్తంభం కూడా అంతే ముఖ్యమని.ధ్వజస్తంభం ఉంటేనే దేవాలయానికి ఆలయత్వం ఉంటుందని పురోహితులు తారనాథ శర్మ తెలిపారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానకార్యక్రమంఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఫిబ్రవరి 6వ తేదీ నుండి ఎనిమిదవ తేదీ వరకుజరుగుశ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్సమేత ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని నలుమూలల నుండి అశేష సంఖ్యలో శ్రీరామభక్తులందరూవిచ్చేసిపూజా కార్యక్రమాలను విజయవంతంచేసిదైవప్రసాదాన్నిస్వీకరించి భగవత్కృపకు పాత్రులు కావలయునని వారు కోరారు



# కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలి

**- విద్యను నిర్లక్ష్యం చేస్తే దేశ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది - పిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర**



**గోరంట్ల జనవరి 31 మనం న్యూస్ :** ఫిబ్రవరి రెండవ తేదీ జరుగు కేంద్ర బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర కేంద్ర ప్రభుత్వంను కోరారు. ఈ సందర్భంగా పి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం విద్యారంగాన్ని తన చెప్పు చేతుల్లోకి పెట్టుకొని, రాష్ట్రాల ఫెడరల్ హక్కులకు భంగం కలిగిస్తు.. విధ్యా రంగానికి కేంద్ర బడ్జెట్లో 10శాతం రాష్ట్ర బడ్జెట్లో 20శాతం శాతం నిధులు కేటాయించాలని డిమాండ్‌చేశారు. ప్రాథమిక పాఠశాలల మూసివేతను నిలుపుదల చేయాలన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. విద్యా వ్యాపారాన్ని రద్దు చేయాలన్నారు దేశ అభివృద్ధికి విద్యే పునాది కానీ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లలో విద్యారంగానికి కేటాయింపులు రోజు రోజుకీ తగ్గిపోతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీడీపీకి అనుగుణంగా, కనీసం కేంద్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు మౌలిక వసతుల లేమితో కుదేలవుతున్నాయి. ఉపాధ్యాయ పోస్టులుఖాళీగాఉండగా, ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు,తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధానాలను అమలు చేయడం తక్షణమే నిలిపివేయాలి. ఉన్నత విద్యా సంస్థలకు నిధులు తగ్గించి, విద్యారంగాన్ని ప్రైవేటీకరణ వైపు నెట్టడం దేశానికి తీరని నష్టమని చంద్ర తెలిపారు.

## చదువే విద్యా కుసుమాలకు దివ్య ఆస్త్రంలా దోహదం

**- సీజనల్ హాస్టల్ సద్వినియోగం చేసుకోండి**





**కుందుర్పి, జనవరి, 31 మనంన్యూస్ :** సమాజంలో నేడు చదువే విద్యాకుసుమాలకు దివ్య ఆస్త్రంలా దోహద పడుతుందని , ఈ హాస్టల్ ను ప్రతి ఒక్కరు విద్యార్థి సక్రమంగా వినియోగించు కోవాలని ,ఎస్ ఎస్ ఏ, ఏ ఎం ఓ ,వేణుగోపాల్, సీఎంఓ, చంద్రశేఖర అలెస్కో లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎనుముల దొడ్డి గ్రామంలో వెలసిన సీజనల్ హాస్టల్లో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎస్సి ఏఎమ్ఓ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం కుందుర్పి మండల పరిధిలోని ఎనిమల్ దొడ్డి గ్రామంలో శనివారం తొలత చదువుల తల్లి సరస్వతి మాతాకు వేణుగోపాల్ చంద్రశేఖర్ పూజలు నిర్వహించారు. సీజనల్ హాస్టల్లో అధికారులు చేతుల మీద రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధి కోసం కూలి వలస వెళ్లిన విద్యార్థులు విద్యాభ్యాసం చేయడానికి ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతోనే సీజనల్ హాస్టల్ను ఏర్పాటు చేశారు. ఈ సీజనల్ హాస్టల్ లో విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. విద్యార్థులు ఈ హాస్టల్ సౌకర్యాన్ని వినియోగించుకుని చక్కగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహార వసతిని కల్పించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర అసిస్టెంట్ ,ఏఎంఓ, పణిరాజు, మండల విద్యాశాఖ అధికారులు, లక్ష్మీదేవి, తిప్పేస్వామి, క్లస్టర్ చైర్మన్, గోపాల్ నాయుడు, ప్రైమరీ హెడ్మాస్టర్ ,సర్పంచ్, గ్రామ పెద్దలు , సీజనల్ హాస్టల్ సిబ్బంది , క్లస్టర్ రీసెర్చ్ పర్సన్స్ నాగభూషణ,నరసింహులు,మహేష్,మోహన్ బాబు ,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్, దాదావలి, డేటా ఎంట్రీ ఆపరేటర్, నరసింహమూర్తి లు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం




**బొమ్మనహల్ జనవరి 31 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు చల్లా శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో స్పర్శ లెప్రసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి ఉన్న వారిని గుర్తించండి. కుష్ఠి వ్యాధిగ్రస్తుల పట్ల ఎలాంటి భేదాభిప్రాయాలు చూపకుండా వ్యాధి పూర్తిస్థాయి నిర్మలనకు కృషి చేద్దామని ఆమె పేర్కొన్నారు. అలాగే కమ్యూనిటీలో వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు సమర్థవంతంగా చేపట్టడం జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశమనిఅన్నారు.ఇందులో భాగంగానే మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామంలో 104 వైద్య సేవలు ప్రజలకు అందించినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రుక్మిణి, ఏఎన్ఎం శర్మస్ బి, బి ఎమ్ ఎల్ హెచ్ పి అఖిల, పి హెచ్ ఎన్. చిలకమ్మ, ఆశాలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ



**గుత్తి జనవరి 31 (మనంన్యూస్) :** గుత్తి పట్టణంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీభరత్,గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు ఈశ్వర్, కార్మిక శాఖ డైరెక్టర్ వెంకటశివుడు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ముఖ్య అతిథులకు సంబంధిత అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి నూతన బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.